35

సెంట్రల్ ఒహాయొ తెలుగు సంఘం
TELUGU ASSOCIATION OF CENTRAL OHIO
ESTD 1984
భాష సంస్కృతి సంగమం



# ప్రగతి పత్రిక

# pragati patrika

2019

FOR A BRIGHTER, HEALTHIER SMILE CALL US TODAY! (614) 766-5600

# CREATING BEAUTIFUL SMILES EVERY DAY




## AFFORDABLE DENTAL CARE FOR ADULTS & CHILDREN

- Porcelain Veneers & Bonding
- Dental Implants
- Teeth Whitening
- Crowns & Bridges
- Partial & Full Dentures
- Pediatric Dentistry
- Invisalign Clear Braces

APARNA SADINENI, DDS, AAACD, MAGD, FICOI

American Academy of Cosmetic Dentistry
ACCREDITED MEMBER

- Always Accepting New Patients
- Refer A Friend & Earn $25 Dollars Credit
- Most Dental Insurance Plans Accepted



10% OFF ON ALL THE COSMETIC DENTAL PROCEDURES

APARNA SADINENI, DDS, AAACD, MAGD, FICOI
DUBLIN METRO DENTAL
Cosmetic, Family & Implant Dentistry
www.DublinMetroDental.com

572 Metro Place North, Dublin, Ohio 43017
CALL US TODAY! (614) 766-5600
Follow Us On:- /DublinMetroDental

SAME DAY EMERGENCIES AND EVENING & SATURDAY APPOINTMENTS AVAILABLE

In the Name and by the Authority of

# THE STATE OF OHIO

**WHEREAS,** Diwali, a festival of great significance, is celebrated annually by millions of Hindus, Sikhs, Jains, and Buddhists throughout the United States and across the globe; and

**WHEREAS,** Diwali is celebrated by Hindus as a day of thanksgiving for the homecoming of Lord Rama and the beginning of the new year for many Hindus; and

**WHEREAS,** Diwali is a festival of lights during which celebrants light small oil lamps, place them around the home, and pray for knowledge, peace, and universal well-being; and

**WHEREAS,** for Sikhs, Diwali is celebrated as the day that the sixth founding Sikh Guru, or revered teacher, Guru Hargobind, was released from captivity by the Mughal Emperor Jahangir; and

**WHEREAS,** for Jains, Diwali marks the anniversary of the attainment of moksha, or liberation, by Mahavira, the last of the Tirthankaras (the great teachers of Jain dharma), at the end of his life in 527 B.C.; and

**WHEREAS,** for Buddhists, especially Newar Buddhists, Diwali is commemorated as Ashok Vijayadashami, the day the great Emperor Ashoka embraced Buddhism as his faith.

**NOW, THEREFORE, We, Mike DeWine and Jon Husted, Governor and Lieutenant Governor of the State of Ohio,** do hereby recognize

## DIWALI

On this 26th day of October 2019.

Mike DeWine
Governor

THE GREAT SEAL OF THE STATE OF OHIO

Jon Husted
Lieutenant Governor

# index


| | |
|---|---|
| ఎగ్జిక్యూటివ్ కమిటీ | 06 |
| అధ్యక్షుని సందేశం | 07 |
| ట్రస్టీలు - వర్కింగ్ కమిటీలు | 08 |
| వాలంటీర్లు - స్పాన్సర్లు | 09 |
| రంగోలి పోటీలు | 11 |
| సంక్రాంతి - ఉగాది విశిష్టత | 13 |
| సంక్రాంతి సంబరాలు | 15 & 17 |
| 52 అక్షరాల తెలుగు దనం | 19 |
| అక్షరమాల | 21 & 23 |
| అక్షరమాల విజేతలు | 25 |
| విద్యార్థి రత్న | 27 |
| గొల్లపూడి మారుతీరావు - శ్రీలత రేవూరు | 28 |
| కవితలు | 31 & 33 |
| విశ్వరూపం! - శ్రీకాంత్ పోతినేని | 36 |
| ఉగాది వేడుకలు | 37 |
| క్రీడలు | 39 & 44 |
| ఒక నీతి కథ | 41 |
| చారిటీ, ఇతర కార్యక్రమాలు | 43 |
| పిక్నిక్ | 45 |
| దీపావళి ధమాకా | 47 & 48 |

# Executive Committee




*First Row:*
Sahith Buddala, Anvita Dandu, Sraavya Potluri, Thulasi Vuligadla, Ashika Kamisetty, Rithvik Potluri, Siddartha Revur

*Second Row:*
Supriya Thota, Swetha Priyanka Addaganti, Saritha Nandimalla, Veena Kamisetty, Harika Kommuri, Shyam Gadde,Pradeep Guntaka,Raj Vantipalli

*Third Row:*
Siva Chava, Vijay Kakarla, Sudhir Kanagala, Swamy Kavali, Harsha Kamineni, Phani Bhushan Potluri, Jagannath Chalasani,Srinivas Paruchuri,Venu Abburi,Pradeep Kumar Chandanam

*Missing from picture:*
Pratap Kanteti, Rachana Bukka, Sree Varshini Mudhuluru, Subhashini Sadanala, Sandhya Kanaka

# అధ్యక్షుని సందేశం



అందరికీ నమస్కారం

2019 సంవత్సరంలో సెంట్రల్ ఒహాయొ తెలుగు సంఘం (టాకొ) నిర్వహించిన అన్ని కార్యక్రమాలు దిగ్విజయం అవట్టానికి కృషి చేసిన సంఘం సభ్యులకి మరియు విచ్చేసిన అందరికీ నా మనస్సుమాంజలి. తెలుగు సంఘం తొలి వేడుక ముగ్గులు, గాలిపటం, చిత్రకళల పోటీలతో జనవరి 6న సాయిబాబా మందిరంలో మొదలైంది. ఈ సంవత్సరం కొత్తగా తొక్కుడుబిళ్ళ మరియు హరికథల పోటీని పరిచయం చేసాము. దీనికి మంచి స్పందన లభించింది. ఔత్సాహికులు ఎందరో ఈ పోటీల్లో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల సాయంత్రం, ఆహ్లాదకర వాతవరణంలో మొదలైంది. కొత్తకళాకారులని ప్రోత్సహించటానికి చేసిన డబ్-స్మాష్ ప్రోగ్రాంకి విశేష స్పందన లభించింది. విజేతలకు వేదికమీద స్పాన్సర్ల చేత బహుమతులు ఇప్పించటం జరిగింది. పసందైన భోజనం, అనుకున్న సమయనికే కార్యక్రమాలను ముగించటం ఈ సాయంత్రపు ప్రత్యేకతగా నిలిచాయి.

ప్రతి ఏడాది అక్షరమాల పేరిట నిర్వహించే తెలుగు పోటీల కార్యక్రమం ఈ సంవత్సరం కూడా విజయవంతంగా నిర్వహించబడింది. పిల్లల విభాగంలో 'తెలుగులో వ్రాయుట', 'తెలుగులో మాట్లాడుట' మరియు 'కథలు చెప్పుట' పోటీలకి పెద్ద సంఖ్యలో పిల్లలు పాల్గొన్నారు. అలాగే పెద్దవారి విభాగంలో న్యాయనిర్ణేతల నడుమన జరిగిన 'వక్తృత్వం' మరియు 'ఏకపాత్రాభినయం' పోటీలక్కూడా ఎక్కువ మంది పాల్గొనటం ద్వారా సరదాగా సాగిపోయింది. ఈ సంవత్సరం కొత్తగా సంగీత పోటీలని కూడా ఈ అక్షరమాలలో జత చేర్చాము. దీనికి పిల్లలు మరియు పెద్దల నుంచి విశేష ఆదరణ లభించింది. విజేతలందరికీ ఉగాది వేడుకల వేదిక మీద స్పాన్సర్ల చేతుల మీదుగా బహుమతులు ఇప్పించాము. ఉగాది సాంస్కృతిక వేడుకలకి ప్రసిద్ధ చలనచిత్రకళాకారుడు సునీల్, మనందరం ఎంతో ఇష్టపడి అభిమానించే గాయకురాలు 'సుమంగళి', గాయకుడు 'సందీప్' ప్రధాన అకర్షణగా నిలిచారు. సునీల్ చేసిన హాస్యభరిత 'బధిరులకు వార్తలు' కార్యక్రమం, సభామందిరం అంతా నవ్వులతో నింపింది. పెద్దపిల్లలతో సునీల్ చేసిన నృత్యానికి సభాప్రాంగణం అంతా కరతాళధ్వనులతో మారుమోగిపోయింది. అలాగే సుమంగళి మరియు సందీప్ ఇరువురూ శ్రావ్యమైన యుగళగీతాలు, హుషారెత్తించే పాటలతో ప్రేక్షకులని అలరించారు.

వేసవికాలంలో జరిపిన పిక్నిక్ మరియు ఆడవారిని ప్రోత్సహిస్తూ నిర్వహించిన అనేక క్రీడలు వాటి స్థాయిని ఒక మెట్టు పెంచే తీరుగా జరుపబడ్డాయి. పిక్నిక్ లో ఖో-ఖో ఆటని ఆడినప్పుడు అందరూ ఒకసారి తమ చిన్నతనాన్ని గుర్తుచేసుకున్నారు.

భారతదేశం నుంచి వచ్చిన మన తెలుగు కవులు శ్రీ నవీన్ వాసిరెడ్డి, శ్రీ నందిని సిద్దారెడ్డి గారు మరియు శ్రీమతి మల్లీశ్వరి గార్లతో ఒక సాయంత్రం సాహిత్యగోష్టిని ఏర్పాటుచేసాము. ఈ కార్యక్రమానికి పలువురు తెలుగు భాషా ప్రియులు హాజరయ్యారు. అతిథులు వారి రచనల గురించే కాకుండా తెలుగుభాషతో వారికున్న మక్కువని, అమెరికాలో వారి అనుభవాలని పంచుకున్నారు. చాలా అందంగా, ఆహ్లాదకరంగా ఆనాటి సాయంత్రం తెలుగుతనం తీపితో నిండిపోయింది.

టాకో సంబరాల చివరి వేడుకయిన దీపావళి కూడా చాల ఘనంగా, జయప్రదంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో కూడా చిన్న, పెద్ద అందరూ తమ తమ నృత్యాలతో, గానంతో, నాటికలతో ప్రేక్షకులని అలరించారు. ఈ కార్యక్రమానికి గాయకుడు ప్రవీణ్ కుమార్ కొప్పోలు, శ్రుతి నండూరి , మధూ నెక్కంటి మరియు చలనచిత్ర కళాకారిణి స్నిగ్ధ ఆ సాయంత్రానికే ఒక వన్నెని తెచ్చారు. వారు పాడిన పాటలు, ప్రేక్షకులని హుషారెత్తించటమే కాకుండా పిల్ల, పెద్ద అందరూ వేదిక ఎక్కి డాన్స్ వేసేలా చేసాయి. సభామందిరం అంతా ఈలలు, అరుపులు, కేరింతలతో నిండి పోయింది. ప్రముఖ బుల్లితెర కథానయకుడు శ్రీ ఉదయభాస్కర్ దర్శకత్వ పర్యవేక్షణలో ప్రదర్శించిన 'బాబు బంగారం' హాస్య నాటిక అందరినీ నవ్వుల్లో ముంచెత్తింది.

ఈ సంఘం తరుపున రెండుసార్లు ఇమ్మిగ్రేషన్ మరియు పెట్టుబడిదారులని ఆకర్షించే సదస్సులు జరుపబడ్డాయి. ఈ సంవత్సరం సెంట్రల్ ఒహాయొ తెలుగు సంఘం నిర్వహించిన కార్యక్రమాలన్నిటికి విందు భోజనాలను ఏర్పాటు చేసిన హవేలి బిస్ట్రో, మిర్చి మరియు హైదరబాద్ హౌస్ విక్రేతలను తొలిసారి టాకో కి పరిచయం చెయ్యటం జరిగింది. మా టాకో కార్యనిర్వాహక సంఘం, ఈ పండుగ సంబంధిత కార్యక్రమాలను నిర్వహించటమే కాకుండా కొలంబస్ లోని పలు సంస్థలు FIA, H2O, NRIVA, తెలంగాణా సంఘం మరియు దేవాలయాలకు మా వంతు సాయం అందించాము. పలు సేవా కార్యక్రమాల ద్వారా సుమారు 8వేల దాకా విరాళాలను సేకరించి వాటిని మిడ్ ఒహాయొ ఫుడ్ బ్యాంక్ కి, హోంలెస్ పీపుల్ షెల్టర్ కి, PURE / CRC / EKAM లాంటి స్వచ్ఛంద సంస్థలకి అందచేయటం జరిగింది. దాతలందరికీ ఈ సందర్భంగా మరొకసారి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఈ సంవత్సరపు కార్యక్రమాలు దిగ్విజయంగా జరగడానికి సహకరించిన మా కార్యవర్గ సభ్యులకు, ట్రస్టీలకు, స్పాన్సర్లకు మరియు వివిధ విభాగాల సభ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. వీరందరి సహాయ సహకారాలు ఈ తెలుగుసంఘానికి ఎప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటున్నాను.ఏ కార్యక్రమం అయినా వాలంటీర్ల సహాయం ఉంటేనే విజయవంతం అవుతుంది. ప్రతి సంవత్సరం అన్ని కార్యక్రమాలకి నిస్వార్థంగా తమ సమయాన్ని కేటాయించి టాకో వేడుకలని విజయవంతం చేసిన, చేస్తున్న ప్రతిఒక్కరికి ఈ సంఘం తరుపున నా హృదయపూర్వక అభినందనలు మరియు కృతజ్ఞతలు. అందరికీ మంచి జరగాలని కోరుకుంటూ ........

జై తెలుగుతల్లి! జై భారతమాత!

మీ

**ఫణి భూషణ్ పొట్లూరి**

# Trustees




*Trustees*
Prasad Kandru, Koteshwara Bodipudi, Srilatha Revur, Srikanth Munagala, Ramesh Kolli

# Working Committees




*Constitution and Election Committee*
1. Suresh Pudhota 2. Ravi Vanguri 3. Sudarshan Reddy Donthireddy

*Life Membership and Foundation Fund Management Committee*
1. Shyam Movva 2. Rathna Rachuri 3. Ramesh Medikonda

*TACO Membership Committee*
1. Ramakrishna Uppala 2. Venu Battula 3. Satya Pallam Raju Bandaru

*TACO Educational and Literary Committee*
1. Kali Prasad Raju Mavuleti 2. Anita Yenigalla 3. Sushma Vadde

## VOLUNTEERS

Abhi Tony
Anika Kamisetty
Anita Metta
Anitha Edupuganti
Anuja Vaka
Anupama Sunkara
Anvesh Pendyala
Aruna Peri
Aruna Vallabhaneni
Asha Paruchuri
Ashoka Kamineni
Avinash Mavuleti
Chakra Veerapuram
Chandra Abburi
Chandra Rayala
Chandrika Nallamothu
Chiranjeevi Sammeta
Chowdary Garapati
Chowdary Nekkanti
Dasaradharam Gadde
Dinesh Jaiswal
Divya Gadde
Eswar Gudaru
Galaxy Deka
Ganesh Vathyam
Gowtam Paruchuri
Hari Undavalli
Hari Yelamanchili
Haritha Kanagala
Hema Kolagatla
Jaisai Sontineni
Jaya Medidi
Jyothi Dandu
Jyothsna Namala
Kali Prasad Mavuleti
Kalyani Mavuleti
Kamala Kamineni
Kavitha Potluri
Keerthi Kaushik Tarani
Kiranmayi Kamineni
Kishan Ramineni
Kishore Kovuru
Krishna Kancherla
Krishna Katragadda
Krishnaveni Mupparaju
Lakshmi Narasimham Peri
Lata Koneru
Latha Kopuri
Maddy Bommireddy
Madhavi Vellanki
Madhu Ballekari
Mahesh Bhavisetty
Manju Kaza
Murali Medidi
Murali Surapaneni
Nagaraju Bheemineni
Nagesh Surapaneni
Narendra Karapakula
Naveen Lingamaneni
Navya Kuppa
Neelima Yelamanchili
Nikhilesh Peteti
Ooha Katragadda
Padma Rudraraju
Phani Donepudi
Poorna Bonda
Pradeepa Kasa
Prasad Gattikoppula
Prasad Kandru
Prasanna Kasarla
Praveen Kamisetty
Praveen Velagapudi
Purna Chandra Rao
Raghu Ganta
Rajesh Cherukuri
Rajesh Sakamuru
Ram Uppala
Ramachandra Rao Revur
Ramarao Kannepalli
Ramesh Medikonda
Ramireddy Tipireddy
Ranjith Raavi
Rathna Rachuri
Ravi Kamtam
Ravi Karnati
Ravi kumari Durvasula
Ravi Neelam
Ravi Prasad Navuluri
Ravi Samineni
Ravi Vanguri
Ravi Varma
Ravikanth Gude
Revathi Mungara
Robert Harris
Sai Bukkapatnam
Sai Sindhuja Kotamgari
Sai Tatineni
Sailaja Bandi
Samatha Jonnala
Samba Aripaka
Sampath Nalam
Sandeep Puli
Saritha Guntaka
Sarojini Gude
Satish Rao Nimmala
Satya Bandaru
Satya Marre
Shankar Neerukonda
Sharandeep Maddamshetty
Shravan Gaddam
Shyam Movva
Sireesha Syamala
Sirisha Gudaru
Siva Avinash Poolla
Siva Paruchuri
Sravani Vallabhaneni
Sreeram Sunkara
Sridhar Kaza
Srilakshmi Yalavarthi
Srilatha Revur
Srinivas Donepudi
Srinivas Gogineni
Srinivas Nitturi
Srinivas Sanga
Srinivas Yalavarthy
Srividya Vantipalli
Subbu Shankarappa
Sudarshan Donthireddy
Sudheer Kopparam
Sujatha Choppara
Sujith Potlapalli
Suneetha Kora
Suresh Pasupathy
Suresh Pudhota
Sushma Lingamaneni
Sushma Vadde
Vamsi Battula
Vamsi Madduluri
Vamsi Nimmagadda
Vamsi Sri Vastavya
Varsha Varun
Vasantha Tumu
Veena Hiremath
Veeresh Vuligadla
Venkat Dulipala
Venkat Kambala
Venkat Kanaka
Venkat Kosaraju
Venkata Ramana Pathipati
Venu Battula
Venu Chava
Venu Edupuganti
Vijai Nelson
Vijaya Mulagapati
Vikram Racherla
Vinod Yadlapalli
Vishnu Nandimalla
Viswa Thamatam

## SPONSORS

Bawarchi
Benzer Pharmacy
Best Brains
Celest
Central Ohio Dental Associates
Dublin Metro Dental
ERP Analysts INC
Garuda Vega
Haveli Bistro
HoloPundits
India Bazaar
India Property
India Warehouse
Infovision21, Inc
Inytes
Jagdish Prabhala
Keshava Reddy Murukuti
Kollipara Associates
Math Plus Academy
MeridianSoft Engineering Services
Mirchi
New York Life - Erik Brown
New York Life - Jason Sowards
New York Life - Ravindra Surti
Niranjan Patel
Ocean Blue Solutions INC
Ramarao Gude
Red One Realty - Koteswara Bodipudi
Rekha Nair
Rockford Homes
Sanjay Sadana
Texo Capital LLC
Tutoring Club
Undavalli Constructions
USG
Vaishno Foods Inc
Veterans of Foreign Wars of Ohio Charities
Yuvika Jewelry



UNDAVALLI
CONSTRUCTIONS
PAY 10% NOW
0%
INTEREST
TILL POSSESSION
668 LUXURY APARTMENTS
2 Bhk, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS
APRERA
APPROVED
JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT
Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports
Design By CREATIVE ETHICS.COM
P
SRIVALLI
PRAVAS
Your Heaven on Earth
LETS YOUR DREAMS COME TRUE
on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA
Bank Loans Available
+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA)
sales@ucpl.io
www.ucpl.io

# Rangoli Competition





















bestbrains
LEARNING CENTERS
Dublin-Polaris-Powell
614.427.0000

Ages (4-15) * FREE ASSESSMENTS * MATH, ENGLISH, ABACUS & Other

Best Brains Columbus is proud to sponsor

**TACO (Telugu Association of Central Ohio)**

and expresses its gratitude to the community for its continued efforts in social and cultural causes!

Thank You!



- **Certified Teachers**
- **Individualized Programs**
- **Small Teacher - Student Ratio**
- **School Aligned Curriculum**
- **Non-Repetitive Material**

**DUBLIN**
2771 Martin Road
Sawmill x Rt 161

**POLARIS**
8893 Commerce Loop Drive
Old St x Polaris Pkwy

**POWELL**
7540 Sawmill Pkwy, Unit F
Home x Sawmill Pkwy

# సంక్రాంతి

'మకర సంక్రాంతి' సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే పుణ్యదినం.ఈ పండుగకు ఇంటికి ధనధాన్య రాశులు చేరతాయి. పౌష్యలక్ష్మితో కళకళలాడే గృహ ప్రాంగణాలతో,ఇల్లిల్లూ ఒక కొత్త శోభతో వెలుగుతూ ఉంటుంది.

మకర రాశిలో సూర్యుడు ప్రవేశించే కాలాన్ని ఉత్తరాయణ పుణ్యకాలంగా పరిగణించిన సనాతన హైందవ సంస్కృతిలో ప్రకృతి పరిశీలన, దాని ప్రభావాల అధ్యయనం కనిపిస్తాయి.వ్యవసాయ ప్రధానమైన మనదేశంలో పంటలు చేతికొచ్చే కాలం ఇది. సంపదను, ఆనందాన్ని కుటుంబంతో, సమాజంతో పంచుకుని సంతోషించే వేడుకలు ఎంతో సందడి చేస్తాయి. రంగవల్లుల శోభలో దివ్యత్వం, కళానైపుణ్యం గోచరిస్తాయి. ప్రతి ఇంటి ముంగిలీ ఒక పత్రంగా, చుక్కలను కలుపుతూ చిత్రించే అబ్బురమైన ముగ్గులు చిత్రాలుగా కనిపిస్తాయి.దేవతలు, తల్లిదండ్రులు, సాటి మనుషులు, ప్రకృతి పట్ల కృతజ్ఞత, ప్రేమను ప్రకటించే పండుగల్లో సంక్రాంత్రికి ప్రాధాన్యముంది. ఆధ్యాత్మికతతోపాటు, మానవీయ సత్సంబంధాల సౌహార్ధమూ పండుగల సత్సంప్రదాయాల్లో కలిసి ఉంటుంది.ఈ సంక్రాంతిలో "సం" అంటే మిక్కిలి "క్రాంతి" అంటే అభ్యుదయం. మంచి అభ్యుదయాన్ని ఇచ్చు క్రాంతి కనుక దీనిని "సంక్రాంతి" గా పెద్దలు చెప్పారు. సంక్రాంతి రోజున దాదాపుగా అందరి ఇళ్ళు మామిడి తోరణాలు కట్టబడి, ముంగిటరంగుల ముగ్గులు,చెరుకు గడలు,పిండి వంటలతో ఘుమ ఘుమ లాడుతూ ఉంటాయి. నువ్వులముద్దలు, అరిసెలు, చెగోడిలు, పాయసం, పరమాన్నం, పులిహోర, గారెలు మొదలయిన పిండి వంటకాలు చేసుకుని కొత్తబట్టలు ధరించి ఈ పండుగను ఆస్వాదిస్తారు. గంగిరెద్దులవారు చక్కగా అలంకరించిన గంగిరెద్దులను ఇంటింటికీ తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటిచేత చేయించే నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉంటాయి. ఆ గంగిరెద్దులు మనము ఇచ్చే కానుకలను స్వీకరిస్తున్నట్లుగా తలలు ఊపుతూ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మోకాళ్ళ మీద వంగటం వంటి విద్యలు వాటికి నేర్పిస్తారు.ఇక హరిదాసులు హరిలో రంగ హరీ అంటూ నడినెత్తిపై నుంచి ముక్కువరకు తిరుమణి నామంతో,కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమనగా చిందులు త్రొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు.

ఈ పండుగని మూడురోజులుగా జరుపుకోవటం అనాదిగా వస్తున్న మన ఆనవాయితి.

మొదటిరోజు,భోగి రోజున కుటుంబం లోని పెద్దలూ పిల్లలూ అందరూ కలసి ఉదయం వేళ కొయ్య దుంగలతో రోడ్లపై భోగి మంటలు వేస్తారు. తమ తమ ఇండ్లలోని, పనికిరాని పాత చెక్క వస్తువులను, ఇతర వస్తువులను మంటలలో పడవేసి, పనికిరాని పాతకు స్వస్తి చెప్పి కొత్త దనాన్ని కోరతారు. ఈ చర్య పాత చెడు అలవాట్లని మాని కొత్త మంచి అలవాట్లని చేసుకోవాలని కూడా సూచిస్తుంది. చాలా కుటుంబాలలో శిశువులకు, పిల్లలకు అంటే సాధారణంగా, మూడు సంవత్సరాల వయసు లోపు వారికి ఒక సాయంకాల వేడుకగా రేగిపండ్లు, పూవులు, చిల్లర నాణేలు కలిపి వారి తలపై పోసి ఆనందిస్తారు. దీనినే భోగి పండ్లు పోయటం అంటారు.

రెండవ రోజు మకర సంక్రాంతి లేదా ' పెద్ద పండుగ'. అంటే ఇది పండుగలలో అన్నిటికంటే పెద్ద పండుగ అని అర్థం. ఈ రోజు అందరూ కొత్త దుస్తులు ధరిస్తారు, దేముని పూజిస్తారు, ఈ రోజున సూర్యుడు మకర రాశి లో ప్రవేశిస్తాడు. కనుక దీనిని మకర సంక్రమణం అని కూడా అంటారు.

మకర సంక్రాంతి పండుగ మూడవ రోజుని కనుమ పండుగ లేదా పశువుల పండుగ అని కూడా అంటారు. ఈ రోజు పశు పక్ష్యాదులను గుర్తు చేసుకుంటూ ప్రత్యేకించి ఆవులను, ఎద్దులను పూజిస్తారు.

# ఉగాది

ఋతువులు మారుతుంటాయి... వాటితోపాటే అవి మనకు ఇచ్చే అనుభూతులుకూడా మారుతుంటాయి. అందుకే ప్రకృతి ఎప్పుడూ నిత్యనూతనంగా ఉంటుంది.శిశిరంలో మోడైపోయిన చెట్లన్ని వసంతంలో చిగుళ్ళు తొడిగి కొత్త సింగారాలొలుకుతుంటాయి. పచ్చగా కళకళలాడుతుంటాయి. ఋతువుల్లో వసంతం మనోహరమైనదీ ఆహ్లాదకరమైనదీనూ. అలాంటి వసంతంలో వచ్చే తొలిమాసం చైత్రం. తిథుల్లో తొలిగౌరవం పాడ్యమిది. అన్నీ తొలిగా వచ్చే ఆరోజే తెలుగువారి ఉగాది. ఈ పండుగ నాడు సూర్యోదయానికి ముందే నిద్రలేచి పిల్లలు,పెద్దలు శాస్త్ర విధిగా తలంటు స్నానం చేసి కొత్త బట్టలు వేసుకుని భగవంతుడిని పూజించి పెద్దల దీవెనలను పొందుతారు.ఉగాది రోజు ప్రత్యేకం పచ్చడి. ప్రకృతి నుండి అప్పుడప్పుడే కొత్తగా వచ్చే కాయలు, పూతలు వీటి ద్వార చేసేవి 1) వేప పువ్వు "చేదు" 2) మామిడి "వగరు" 3) కొత్త బెల్లం "తీపి" 4) కొత్త చింతపండు "పులుపు" 5) పచ్చి మిర్చి "కారం" 6) ఉప్పు "కటువు" ఈ షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేసిన ఉగాది పచ్చడిని ముందుగా దేవుని ముందు నైవేద్యంగా పెట్టి ఆ తర్వాత పరగడుపున తినడం జరుగుతుంది. ఈ ప్రకియంతా శ్రద్ధగా గమనిస్తే ఈ కాలంలో వచ్చే కాయలను పండ్లను తినడం వలన ఆరోగ్యానికి ఎంతో మంచిది అని మనకు శాస్త్రాలు సూచిస్తున్నాయి. తెలుగు నూతన సంవత్సరం మొదటి రోజు అన్ని రకాల రుచులను సమభావదృష్టి గ్రహించే పరమార్థం ఏమిటంటే మానవుడు తన జీవితంలోని సుఖదుఖాలను, మంచి,చెడులను సంతోషంగా ఎదుర్కోవాలి అని. మనిషికి కష్టం కలిగినపుడు కృంగక, మంచి జరిగినపుడు గర్వపడక రెండింటిని సమతుల్యం చేస్తూ జీవితం సాగించాలని భావం.

ఉగాది పండుగ రోజున తెలుగువారు దేవాలయనికి వెళ్ళి దేవుని దర్శించుకొని పంచాంగ శ్రవణం చేస్తారు.

ఉగాది పండుగ రోజున పంచాంగ శ్రవణం వినడం ఆంతర్యం ఎమిటంటే ఉగాది అనేది చైత్రశుద్ధ పాడ్యమితో ప్రారంభం అవుతుంది. ఖగోళంలో ఉన్న గ్రహాల స్థాన ప్రభావ ఫలితంగా మన మహర్షులు తెలిపిన ప్రకారం పన్నెండు రాశులు, 27 నక్షత్రాలను ప్రామాణికంగా తీసుకొని కాల గణనం చేస్తూ వస్తున్నాము. అందుకు ఈ నూతన తెలుగు సంవత్సరాది నాటి నుండి సంవత్సర కాలం పాటు వ్యక్తి జాతక రాశి జన్మనామం ఆధారంగా గోచార గ్రహ ఫలితాలు ,ఆ సంవత్సరంలో జరగబోయే మంచిచెడులు, వర్షపాతం, రైతులకు ఏ పంటలు పండిస్తే లాభాలు కలుగుతాయి, తాను,కుటుంబం,దేశం సుభిక్షంగా ఉండాలంటే గ్రహస్థితి గతులను ఆధారంగా తరుణోపాయాలను తెలుసుకోనే అవకాశం ఉంటుంది. కాబట్టి శాస్త్రాన్ని నమ్మిన వారికి వారి వారి వ్యక్తిగత జాతక ఆధారంగా కొంత ముందస్తుగా జాగ్రత్త పడే అవకాశం అభిస్తుంది.




# BUILD YOUR FUTURE

**PREMIUM LOCATIONS | STRONG SCHOOLS | AFFORDABLE LUXURY**


## THE PINES

*Now Selling*

**More than 10 Floorplans**
**Starting in the $340s**

3809 Whispering Pines Rd., Delaware, OH 43015

**740-417-8576**




**Decorated Model Open Now!** | rockfordhomes.net

# సంక్రాంతి సంబరాలు


ABHITONY PHOTOGRAPHY




ABHITONY PHOTOGRAPHY
NATS


ABHITONY
WARRIOR CONCESSIONS


ABHITONY PHOTOGRAPHY


ABHITONY PHOTOGRAPHY


PIXEL RAINBOW




PIXEL RAINBOW


PIXEL RAINBOW




PIXEL RAINBOW


TACO BAZAAR
PIXEL RAINBOW






TACO BAZAAR
PIXEL RAINBOW


70-SEARTER
PRIVATE SPACE
An event or private party at Haveli Bistro, Columbus is one that stands out. Whether you are hosting a business luncheon or dinner, or a corporate gathering, or celebrating one of life;s milestones with family and friends, we will work with you to meet all your needs for your special event. We thrive to provide the perfect backdrop to make your event extraordinary and one that you will always remember
INDIAN
CUISINE
HAVELI BISTRO
LUNCH
MON - FRI
11:00 am - 2:00 pm
SAT - SUN
11:30 am - 2:30 pm
DINNER
SUN - THU
4:00 pm - 10:00 pm
FRI - SAT
4:00 pm - 10:30 pm
185 N High Street, Columbus, Ohio 43215
(614)-867-5008 | info@havelibistro.com
www.havelibistro.com


TEXO
CAPITAL
Licensed EB-5
Regional
Center
PASSPORT
United States
of America
Fast Route to U.S. Passport
Make Impact on the
U.S. Economy and
Receive Green Card
● Invest $900K in a project
→ Create 10 jobs
→ Receive Green Card
● The Cascade Cliffs Project located in South Amherst, OH is now open for subscriptions
● To learn more, please visit
www.cascadecliffsresort.com
Siddhartha Kamisetti
614-403-4124
skamisetti@texoeb5.com
Texo Capital, LLC
6675 Parkland Blvd, Ste 100
Cleveland, OH 44139
www.texoeb5.com

# సంక్రాంతి సంబరాలు


TELUGU ASSOCIATION OF CENTRAL OHIO
ESTD 1984
2019










Welcome
సంక్రాంతి సంబరాలు











PIXEL RAINBOW









*Best wishes to* TACO

RAMA RAO GUDHE
&
VASAVI GUDHE

DevCare Solutions

Contact:
DevCare Solutions
131 N High Street, Suite 640
Columbus-OH-43215

**Work together and grow together**

- Cost effective onsite & offshore IT solutions
- 100% transparence in all aspects
- On time deliverable within your budget
- Custom mobile & web applications
- Excellent benefits
- Best services that you deserve

IT Solutions Provider
Phone: 614-221-2277



RED ONE
REALTY

**KOTESWARA BODIPUDI**
**REALTOR**
Koti_bodipudi@yahoo.com
6142186267

WWW.Red1Realty.Com

REALTOR MLS

52 అక్షరాల తెలుగు దనం, పదహారణాల తీయదనం ఉన్న తెలుగు గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. కవులు ,పండితులు, మేధావులు, ఆఖరికి విదేశీయులు, పర భాషా పాలకులు కూడా మెచ్చుకున భాష, తెలుగు. భాష లో అందం ఎలా కావాలంటే అలా మలచుకునే భావం, సంగీతంలా వినిపించే పలుకుబడి ప్రపంచంలోనే తెలుగు ను మేటిభాషగా గుర్తించింది .

పుడమి జడలో పరిమళ పద కుసుమం
విశాల జగత్తులో ప్రశాంత భావ సంద్రం
హరివిల్లేరుగాని మనోహర మాధి వర్ణం
మధురిమా లిఖితం.....కమనీయా వచనం..
మన హృదయ సంధాన భాషా వనం
సొగసైన రాగం...రమణీయ శ్రవణం...
మన ఎద పలికే సాహిత్య గాంధర్వ గానం
ఇదే నే తెలుపగల్గిన మన తెలుగు గొప్పదనం

దేశ భాషలందు తెలుగు లెస్స అని శ్రీ కృష్ణదేవరాయలు తెలుగు ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పారు. రాయల గారు చెప్పిన పై మాట ప్రతితెలుగు వారి గుండెల్లో నిరంతరం ప్రతిధ్వనిస్తూనే ఉంటుంది .తేట తేట తెలుగు తీపి గురించి కవులు గానం చేసారు,తెలుగు గడ్డ గుండె కవితలు,సాహిత్యం, సంగీత కళారాధనతో సస్యశ్యామలమైంది.

తరిపి వెన్నెల్ల! ఆణిముత్యాలు జిలుగు
పునుగు జీవాజీ! ఆమని పూల వలపు
మురళి రవాళ్ళులు !కస్తూరి పరిమళములు
కలిసి ఏర్పడే సుమ్ము మా తెలుగు అని నండూరి వారు అన్నారు.

తెలుగు భాష కోటి కిటికీల గాలి మేడ. తెలుగు భాష కొల్లలుగా కొత్త పదాలను తనలో కలుపుతుంది. తెలుగుకి గల హృదయ వైశాల్యం అనన్యం. తెలుగు వారి సహృదయత, సాహితీ రసికత నిరుపమానములు, తెలుగు ఈస్ ది ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్. తెలుగు భాష సంగీతానికి అనువైన అజంతా భాష. పద్య కవిత్వంతో పాటు తెలుగుభాష లో వెలసిన పాటలు, గేయాలు, కీర్తనలు, మరి ఏ ఇతర భాషలోనూ లేవు. రామదాసు కీర్తనలు దేశం అంతా వ్యాపించాయి ,అన్నమయ్య కీర్తనలతో తెలుగు నేల పులకించింది. తెలుగు వారి కళాభినివేశమునకు మూర్తీభవించిన పరాకాష్ఠ త్యాగరాజు.

తెలుగు భాషలో స్పష్టత, నేర్పు, భావం, కూర్పు చాలా అందంగా ఉంటాయి. ఎందరో మహనీయులు, కవులు, కవయిత్రులు మన తెలుగు భాష యొక్క ప్రాముఖ్యత గురించి చాటిచెప్పారు.అందులో ప్రప్రధమంగా నన్నయ్య, తిక్కన, యెఱ్ఱాప్రగడలు మహాభారతం వంటి గొప్పకావ్యాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి, సామాన్య మానవుడికి అర్థమయ్యే విధంగా చక్కగా అనువదించారు. ఆ కవిత్రయానికి జోహార్లు. వీరేకాక గురజాడ అప్పారావు, వీరేశలింగం పంతులు, శ్రీశ్రీ, సి.నా.రె మొదలైన కవులు అందరూ ఎన్నో గొప్ప తెలుగు కావ్యాలు, కథలు రచించారు.మన భాష లో ఎన్నో భక్తి గీతాలు ,రామాయణం ,భాగవతం ,దశావతారాలు ఇలా ఎనెన్నో ఉన్నాయి .ఇంత గొప్ప తెలుగు మాతృభాషగా లభించడం మన పూర్వజన్మ సుకృతం. అందుకే రాయప్రోలు సుబ్బారావు గారంటారు -

ఏ ప్రఫుల్ల పుష్పంబుల నీశ్వరునకు
పూజ చేసితినో ఇందు పుట్టినాడే
కలదమేని పునర్జన్మ కలుగుగాక
మధుర మధురంబైన తెన్గు మాతృభాష

తెలుగు మనకు ప్రాణం. అది పలకాలి అనుక్షణం. అమ్మ భాష అందం కమ్మనైన బంధం.తెలుగు భాషా మాధుర్యాన్ని ఖండ ఖండాంతరాల విస్తరింపజేసింది పద్యకవిత. ఇది తెలుగు ప్రజల సొమ్ము. తెలుగు పద్యం ఎంత పాతదో అంత కొత్తది. ఆపాత మధురం,ఆలోచనామృతం,ఆస్వాదయోగ్యం.'తల్లిపాల వంటిది మాతృభాష, పోత పాలవంటిది పరభాష'. అటువంటి అమ్మ భాషను మరిచి పరభాషకు అంకితమైపోతున్నాము. మాతృభాష కళ్ళలాంటిది, ఇతర భాష కళ్లజోడు లాంటిది. కళ్లజోళ్లు ఎన్నైనా మారుస్తాము కానీ కళ్లు మార్చలేము. మాతృభాష తపస్సు, మహిత జగతికిఉషస్సు. తెలుగే మన ప్రాణం భవితకు మాగాణం. కనుక మనమందరం ముద్దులొలికే తెలుగును ముచ్చటగా పలకాలి. పలుకు పలుకులో కులుకు పరవశించి పలకాలి.

ఇకపోతే ఇప్పటి కాలం పిల్లలు, వారి సంగతి అసలు చెప్పనే వద్దు, తెలుగు పదాలే మర్చిపోతున్నారు. తెలుగు భాష యొక్క గొప్పతనం, తెలుగు జాతి తీయదనం తెలుసుకున్న వాళ్ళకి తెలుగే ఒక మూలధనం అని ఒక కవి చాలా గొప్పగా చెప్పారు. పిల్లలు తెలుగులో మాట్లాడకుండా ఉండటానికి చాలా కారణాలు ఉండవచ్చు, వారు పెరుగుతున్న వాతావరణం, తల్లిదండ్రులు, పాఠశాలలు, స్నేహితులు మొదలైనవి. మొదటి పదమైన "అమ్మ" అనే పదానికి బదులు మమ్మీ, మామ్ అని అక్కడ నుంచి ప్రతి పదం, ప్రతీ సందర్భం, ప్రతీచోట కూడా పిల్లలు తెలుగుకి బదులుగా ఇతర భాషలపై మోజు చూపుతారు. పిల్లలే కాదు, పెద్దవారు కూడా తెలుగులో మాట్లాడితే అదేదో తప్పని లేదా చుట్టు ప్రక్కలవాళ్లు మనకు నాగరికత అనేది తెలియదని అనుకుంటారని వారు కూడా ఇతర భాషలలో మాట్లాడటం మొదలు పెడతారు. ఇది చూసిన పిల్లలు ఇదే పద్ధతిని పాటిస్తారు. కానీ అది తప్పు. ఎవరి మాతృభాష లో వారు మాట్లాడటం వారి హక్కు. ఎన్నో సంవత్సరాలుగా అమెరికాలోనో మరే ఇతర ప్రాంతాలలో ఉన్న మన తెలుగు వారు ఇప్పటికీ తెలుగు భాష అంటే ఎంతో అభిమానం చూపిస్తున్నారు అంటే మన భాష గొప్పదన్నమాటేగా. భారతదేశంలో ఎన్నో భాషలు ఉన్నాయి. ఎవరి భాష వారు నేర్చుకుని అందులో ఉన్న తీపిని ఆస్వాదించ గలిగితే వారు మాతృభాష అభిమానులవుతారు.

ఇక మన కొలంబస్లో మొట్ట మొదటిగా టాకో 2010లో నేటి తరం, ఇక్కడే పుట్టిన పిల్లలకు తెలుగు భాష మాధుర్యాన్ని అందించాలి అని అక్షరమాల (తెలుగు ) పోటీలని నిర్వహించడం మొదలు పెట్టింది. ప్రతి ఏడాది 100 మందికి పైగా పిల్లలు ఈ పోటీలలో పాల్గొంటూ ,తెలుగు భాషాజ్ఞానాన్ని పెంచుకుంటూ భాషాభిమానాన్ని చూపుతున్నారు. తల్లితండ్రులు కూడా పిల్లలని ప్రోత్సహిస్తూ వారి భాషాభిమానాన్ని చాటుతున్నారు.

మాతృభాష తపస్సు, మహిత జగతికి
ఉషస్సు. తెలుగే మన ప్రాణం భవితకు
మాగాణం.తెలుగు నాడును గొల్వరా తమ్ముడా
తెలుగు గాలిని పీల్చరా తెలివిగలవారంతా తెలుగువారేనోయి -
అంటారుకర్లపాలెం కృష్ణారావుగారు.



తెలుగు వారందరం తెలుగులోనే పలకరించుకుందాం. పిల్లలు ఈరోజు నుంచి మమ్మీ డాడ్ అని పిలవడం మానేసి, చక్కగా అమ్మ ,నాన్న అని మన అమ్మ భాషలోనే పిలుచుకొనేలా చేద్దాం.తల్లితండ్రులు-మీరు కూడా మీ పిల్లలతో అలానే పిలిపించుకోండి. చక్కని పలుకుబడులకు, నుడికారములకు తెలుగు భాషయే పుట్టినిల్లు.అమ్మ భాషను గౌరవించుకుని మన గౌరవాన్ని కాపాడుకుందాం

జై తెలుగు జై తెలుగు తల్లి

**- వర్ధిని పత్తిపాటి**

Best Wishes to TACO

infovision21
IT Solutions for the 21st century

6077 Frantz Road Ste 105
Dublin, OH-43017
Phone: (614) 761-8844

www.infovision21.com

*with best compliments from*

VENKAT KOLLIPARA
*CPA, MBA. MT*


CERTIFIED PUBLIC ACCOUNT

*Specializing in inividual Income Taxes*
*Small Business and Professional Corporations*

*for Appointment Call* (614) 777-4246

**Central Ohio Dental Associates**
**Dr Sudhir Sehgal**

| Hilliard Location | Reynoldsburg Location | Columbus Location |
|---|---|---|
| 614-534-0236 | 614-522-0024 | 614-899-0309 |
| 4511 Cemetery Road, Hilliard, OH 43026 | 1709 Brice Road, Reynoldsburg, OH 43068 | 2374 E. Dublin-Granville Road, Suite A & B, Columbus, OH 43229 |



# అక్షరమాల



























# When you leave your job, will you leave your savings behind?



No matter when you leave your job, the money you accumulated in your employer's retirement plan while you were there—like in a 401(k) or 403(b) plan—can make the trip with you. You have several options, just be sure you don't lose track of your assets along the way.

Talking with the right, experienced financial services professional can help you weigh your options and select what's best for you.

## Call me. I'm ready to help!


Erik Brown

Agent
New York Life Insurance Company, Registered NYLIFE Securities LLC, A Licensed Insurance Agency

Member, FINRA/SIPC

5455 Rings Rd, Suite 200 Dublin, OH 43017

Bus. 614-659-8243

Cel. 330-708-9384

Browne@ft.newyorklife.com



When considering rolling over the proceeds of your retirement plan to another qualified option, one of several options is to leave the funds in your existing plan or transfer them into a new employer's plan. You should consult with the Human Resources department of the applicable employer to learn about the options available and any potential tax consequences, applicable fees and expenses. Depending on the state where you reside, assets held in a retirement plan may enjoy greater protection from creditors than in other types of tax –qualified vehicles. Neither New York Life, its subsidiaries, nor its agents can provide tax or legal advice, so please consult with a tax or legal advisor before taking any action.

Services, investment options, fees, expenses, and liquidity in the new option under consideration may be different from your current retirement plan's.



New York Life Insurance Company,
New York Life Insurance and Annuity Corporation (a Delaware Corporation),
51 Madison Avenue
New York, NY 10010,
www.newyorklife.com.

SMRU442879 (Exp. 12/31/19)


NEW YORK LIFE




















Telugu Association of Central Ohio
DIVERSITY


GYMNASIUM









## ALLERGY & ASTHMA CLINICS OF OHIO

Allergy season is here! Schedule an appointment with one of our Board Certified Allergists:
Dr. Suresh Sharoff
Dr. Sridhar Guduri
Dr. H.C. Nataraj
**Call to schedule at 614-760-0099**
Visit our website at:
**www.ohioallergyclinic.com**



**We have nine convenient locations to meet your allergy and asthma needs.**

Dublin, Ohio
Grove City, Ohio (2 locations)
East Columbus, Ohio
Mansfield, Ohio
Lancaster, Ohio
Logan, Ohio
Westerville, Ohio
Zanesville, Ohio




Coming Soon
to
Columbus

## Milex® COMPLETE AUTO CARE

powered by Mr. Transmission® The Professionals

TUNE-UPS • BRAKES • AIR CONDITIONING • TRANSMISSIONS

Ph.: 614 600-5556
e-mail: cars@milex70.com

## FARMERS INSURANCE

CHANDRA INSURANCE AGENCY
7239 Sawmill Road, Suite 205 • Dublin, OH 43016



SURESH CHANDRA
Insurance Agent
schandra@farmersagent.com
(614) 923-1100



JAGAT NAYAR
Insurance Consultant
jagat.schandra@farmersagency.com
(614) 204-5973

HER Realtors

SURESH CHANDRA
REALTOR
(614) 408-8090 • c (614) 327-6050
5725 Perimeter Drive • Dublin, OH 43017
suresh.chandra@herrealtors.com





SHAMI SRIVASTAVA

RATANPUR TARANA DANCE SCHOOL
• Kathak, Bharatnatyam, Folk and Bollywood dances

VERSATILE INTERIORS
• Interior Designer & Consultants (since 1991) (IIID, Interior Design Institute California)
• Exclusive Designs : Space Planing Elevations, Material Specifications
• Homes, Offices & Restaurants.

Contact :
Cell : 614-323-9483
e-mail: versatileinteriors@yahoo.com
website: www.rtdanceschool.com

# అక్షరమాల విజేతలు

| Competetion | Category | Prize | Name |
|---|---|---|---|
| Music | Light music | 1ST | Prajwal Prakash |
| Music | Light music | 2ND | Srikruthi Godavarathi |
| Music | 5 to 8 | 1ST | Vaishnavi Bhatt |
| Music | 5 to 8 | 2ND | Ashish Gadepalli |
| Music | 9 to 12 | 1ST | KalyanRam Cheruvu |
| Music | 9 to 12 | 2ND | Jahnavi Ikkurti |
| Music | 13 to 17 | 1ST | Samhit Kasichainula |
| Music | 13 to 17 | 2ND | Srujana Kokkeragadda |
| Music | Adults | 1ST | Rajitha Bonagiri |
| Music | Adults | 2ND | Sravani Gadepalli |
| Elocution | Women | 1ST | Jayasri Polina |
| Elocution | Women | 2ND | Sridevi Kodela |
| Elocution | Men | 1ST | Jatin Chalasani |
| Elocution | Men | 2ND | Rajashekar Godavarthi |
| Mono Action | Adults | 1st | Shravani Gadepalli |
| Mono Action | Kids | 1st | Sripal Godavarthi |
| Spelling Bee | Juniors | 1st | Lokesh Gadudasu |
| Spelling Bee | Juniors | 2nd | Sahasra Doddapaneni |
| Spelling Bee | Juniors | 3rd | Rishith Bethina |
| Spelling Bee | Seniors | 1st | Shreyas Mavuleti |
| Spelling Bee | Seniors | 2nd | Sri Pranathi Paidimarri |
| Spelling Bee | Seniors | 3rd | Srikruthi Godavarathi |
| Story Telling | 1 | 1st | Advitha Yalavarthi |
| Story Telling | 1 | 2nd | Manaswini Mupparaju |
| Story Telling | 1 | 3rd | Sreeman Tadi |
| Story Telling | 2 | 1st | Sahasra Doddapaneni |
| Story Telling | 2 | 2nd | Rishith Bethina |
| Story Telling | 2 | 3rd | Lokesh Gadudasu |
| Story Telling | 3 | 1st | Chetas Pyla |
| Story Telling | 3 | 2nd | Sripal Godavarthi |
| Story Telling | 3 | 3rd | Srikara Pydimarry |
| Story Telling | 4 | 1st | Saharsh Tummala |
| Story Telling | 4 | 2nd | Lasya Kopuri |
| Story Telling | 4 | 3rd | Sri Pranathi Pydimarry |
| Writing | 1A | 1st | Nethra Denduluri |
| Writing | 1A | 2nd | Sri Saanvi Pendyala |
| Writing | 1A | 3rd | Arjun jujjavarapu |
| Writing | 1B | 1st | Hamsika kapaganti |

| Competetion | Category | Prize | Name |
|---|---|---|---|
| Writing | 1B | 1st | Saanvi Nallamothu |
| Writing | 1B | 2nd | Bhavini Gayam |
| Writing | 1B | 3rd | Suhas Korada |
| Writing | 2A | 1st | Mukundapriya Vanaparthi |
| Writing | 2A | 2nd | Harini Kalabairgi |
| Writing | 2A | 3rd | Advita Yalavarthi |
| Writing | 2B | 1st | Sanjay Reddy Vangala |
| Writing | 2B | 2nd | Shrika Duripala |
| Writing | 2B | 3rd | Yoshita Gabbi |
| Writing | 3 | 1st | Shreyas Mavuleti |
| Writing | 3 | 2nd | Lokesh Gadudasu |
| Writing | 3 | 3rd | Sahasra Doddapaneni |
| Writing | 4 | 1st | Chethas Pyla |
| Writing | 4 | 2nd | Nikhil Cherukupally |
| Writing | 4 | 3rd | Maanas Irukulapati |
| Writing | 5 | 1st | Sree Pranati pydimarry |
| Writing | 5 | 2nd | Srikruthi Godavarthi |
| Story Writing | Adults | 1st | Srikanth Potineni |
| Kavithalu | Adults | 1st | Srilakshmi Gadiparthi |
| Kavithalu | Adults | 1st | Sreenivas Kompally |




HAPPY
PONGAL
Wishing you all a very Happy and
Prosperous Pongal
from
Dega Family
holopundits
CREATING SOLUTIONS WITH EMERGING TECHNOLOGIES
AR • VR • MR (Wearable | Mobile)
www.holopundits.com | info@holopundits.com | 614-707-5225
Total AR™
Your Own Pocket Genie
An enterprise platform to create and publish
Augmented Reality content
2019 AUGGIE AWARDS FINALIST
BEST ENTERPRISE
SOLUTION
Download
TotalAR App Now
Scan the card for AR experience
Step1
Step2
Step3
Download TotalAR
Scan Image or TAR code
View content in AR
App Store
Google Play
www.totalar.com

# విద్యార్థి రత్న - 2019

## Class of 2023



*Awarded to…*
**Anurag Kolagatla Reddy**
(The Wellington School)



*Awarded to…*
**Vaishnavi Labhishetty**
(Olentangy High School)



*Awarded to…*
**Rithvik Potluri**
(Olentangy Liberty High School)



*Awarded to…*
**Sanyog Polkam**
(Olentangy Liberty High School)



*Awarded to…*
**Manasa Saisri Prabhala**
(Dublin Jerome High School)








# గొల్లపూడి మారుతీరావు

## శ్రీలత రేవూరు

(ఏప్రిల్ 14, 1939 - డిసెంబరు 12, 2019)

మనందరం ఎంతో ప్రేమగా పిలుచుకొనే మన 'గొల్లపూడి' గారు రచయిత, నటుడు, సంపాదకుడు, వ్యాఖ్యాత, విలేఖరి. తెలుగు సాహిత్యాభివృద్ధికి విశేష కృషి చేశారు. తెలుగు సినిమా రంగంలో మాటల రచయితగాను నటుడిగానూ సుపరిచితులు. సినిమాల్లోకి రాకముందు నాటకాలు, కథలు, నవలలు రాశారు. రేడియో ప్రయోక్తగానూ, అసిస్టెంట్ స్టేషను డైరెక్టరుగానూ, ఆంధ్రప్రభ (దినపత్రిక) ఉపసంపాదకుడిగానూ పనిచేశారు. సినిమా రంగంలో ఆయన మొట్టమొదటి రచన డాక్టర్ చక్రవర్తికి గాను ఉత్తమ రచయితగా నంది అవార్డుతో బాటు మరో మూడు నందులు అందుకున్నారు. తెలుగు నాటక రంగం మీద ఆయన వ్రాసిన వ్యాసాల పరంపరను ఆంధ్ర విశ్వవిద్యాలయం లోని థియేటర్ ఆర్ట్స్ విభాగంలో పాఠ్యపుస్తకంగా నిర్ణయించారు. ఆయన రాసిన కళ్ళు నాటకం ఉస్మానియా విశ్వవిద్యాలయం మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ విద్యార్థులకు పాఠ్యపుస్తకం. ఆయన రచనల మీద పరిశోధన చేసి, ఎం.ఫిల్, మరియు డాక్టరేట్లు సాధించిన వారు కూడా ఉన్నారు. చాలా సెమినార్లలో మారుతీరావుగారు కీలకోపన్యాసకునిగా వ్యవహరించారు.

మారుతీ రావుగారు 1939 ఏప్రిల్ 14 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విజయనగరంలో అన్నపూర్ణ, సుబ్బారావుగార్లకు అయిదవ సంతానంగా జన్మించారు. సి.బి.ఎం. ఉన్నత పాఠశాల, ఎ.వి.ఎన్ కళాశాల మరియు ఆంధ్ర విశ్వవిద్యాలయము లలో మారుతీరావు విద్యాభ్యాసం సాగింది. ఆయన మ్యాథమేటికల్ భౌతిక శాస్త్రములో బి.యస్సీ (ఆనర్స్) చేశారు.

మారుతీరావుగారు 1959లో ఆంధ్రప్రభ దినపత్రిక ఉపసంచాలకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించాడు. తరువాత రేడియోలో ట్రాన్స్మిషన్ ఎగ్జిక్యూటివ్ గా ఎంపికై, హైదరాబాదుకు మారారు. ఆకాశవాణి విజయవాడలో కూడా పనిచేశారు. కార్యక్రమ నిర్వాహకునిగా పదోన్నతి పొంది, సంబల్పూర్ వెళ్ళి తరువాత చెన్నె, కడప కేంద్రాలలో కూడా కార్యక్రమ నిర్వాహకునిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1981లో ఆకాశవాణి కడప కేంద్రం ఉప డైరెక్టరుగా పదోన్నతి పొందారు. మొత్తం ఇరవై సంవత్సరాలు పనిచేసి, అసిస్టెంట్ స్టేషను డైరెక్టర్ హోదాలో పదవీ విరమణ చేశారు. తరువాత ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య సినిమాతో నటుడిగా సినిమారంగ ప్రవేశం చేశారు.

ఈయన రాసిన తొలి కథ ఆశాజీవి. చిన్న వయసులోనే రాఘవ కళా నికేతన్ పేరున ఆయనొక నాటక బృందాన్ని నడిపారు. ఆడది, కుక్కపిల్ల దొరికింది, స్వయంవరం, రిహార్సల్స్, వాపస్, మహానుభావులు నాటకాలకు నిర్మాణం, దర్శకత్వం వహించడంతోపాటు వాటిల్లో ప్రధానపాత్రధారిగా నటించారు కూడా.

విద్యార్థి దశలో ఉండగానే శ్రీవాత్సవ రచించగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కె.వి.గోపాలస్వామి దర్శకత్వం వహించిన స్నానాలగది నాటకంలోనూ, భమిడిపాటి రాధాకృష్ణ రచించిన మనస్తత్వాలు నాటకంలోనూ నటించారు. ఆయన రచన అనంతం, ఉత్తమ రేడియో నాటకంగా అవార్డును తెచ్చిపెట్టింది. అప్పటి సమాచార, ప్రసార శాఖామాత్యుడు డాక్టర్ బి.వి.కేశ్కర్ చేతులమీదుగా ఈ అవార్డును అందుకొన్నాడు. మనస్తత్వాలు నాటకాన్ని ఆంధ్ర అసోసియేషన్, కొత్తఢిల్లీ వారికోసం ప్రదర్శించాడు. ఆ అసోసియేషనుకు వి.వి.గిరి అధ్యక్షులు. చైనా ఆక్రమణపై తెలుగులో మొట్టమొదటి నాటకం రచించి, చిత్తూరు, మదనపల్లె, నగరిలలో ప్రదర్శించగా వచ్చిన సుమారు యాభై వేల రూపాయల నిధులను ప్రధానమంత్రి రక్షణ నిధికి ఇచ్చారు.చైనా విప్లవం పై తెలుగులో వచ్చిన మొట్టమొదటి నాటకం వందే మాతరంను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార శాఖ ప్రచురించింది.

మారుతీరావుగారి వివాహం 1961 నవంబరు 11న, విద్యావంతులు సంగీతజ్ఞుల కుటుంబంలో పుట్టిన శివకామసుందరితో హనుమకొండలో జరిగింది. మారుతీరావుకు ముగ్గురు మగసంతానం సుబ్బారావు, రామకృష్ణ మరియు శ్రీనివాస్.

1992 ఆగస్టు 12న మారుతీరావు చిన్న కుమారుడు గొల్లపూడి శ్రీనివాస్, తన తొలి ప్రయత్నంగా ప్రేమ పుస్తకం అనే చిత్రానికి దర్శకత్వం వహిస్తూ చిత్రీకరణ సమయంలో జల ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించాడు. మారుతీరావుగారు, తన కుమారుని జ్ఞాపకంగా, గొల్లపూడి శ్రీనివాస్ జాతీయ అవార్డు నెలకొల్పి, ప్రతి యేటా ఉత్తమ నూతన సినిమా దర్శకునికి రూ. 1.5 లక్షలు నగదుబహుమతి, ప్రముఖ చిత్రకారుడు దర్శకుడు బాపు రూపొందించిన బంగారపు జ్ఞాపికనూ ప్రధానం చేస్తున్నారు. సినిమాకు సంబంధించిన ఏదేని అంశంపై విశేష ఉపన్యాసం చేసిన ప్రముఖునికి గౌరవసూచకంగా రూ.15, 000 గొల్లపూడి శ్రీనివాస్ మెమోరియల్ లెక్చర్ పేరిట బహూకరిస్తారు.

1963లో డాక్టర్ చక్రవర్తి చిత్రానికి స్క్రీన్ ప్లే రాశారు. మారుతీరావుగారికి అది మొదటి సినిమా. తొలి ప్రయత్నంలోనే ఉత్తమ కథారచనకుగాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన నంది అవార్డు లభించింది. మారుతీరావుగారు నటునిగా ప్రధానపాత్ర పోషించిన తొలి చిత్రం, ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య ఘనవిజయం సాధించిన తరువాత వెనుదిరిగి చూడవలసిన అవసరం కలుగలేదు. 250 చిత్రాలకు పైనే, సహాయక నటుడిగా, హాస్య నటుడిగా వివిధ పాత్రలలో నటించారు. సంసారం ఒక చదరంగం, తరంగిణి, త్రిశూలం, అసెంబ్లీ రౌడీ, ముద్దుల ప్రియుడు, ఆదిత్య 369 ఆయన నటించిన కొన్ని సినిమాలు.

మారుతీరావుగారిని ఒక్క భారతదేశంలోనే కాకుండా వివిధ దేశాల్లో అనేక బిరుదులు, సన్మానాలు వరించాయి. ఉత్తమ కథా రచయితగా, స్క్రీన్ ప్లే రచయితగా, సంభాషణల రచయితగా, నటుడిగా ఐదు సందర్భాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నంది అవార్డును, 2017లో కళారత్న పురస్కారంను అందుకున్నారు. అంతే కాకుండా ఆయన నటించిన అనేక నాటకాలకు కూడా పలు పురస్కారాలు లభించాయి.

బుల్లితెరమీద ఈటీవీ నిర్వహించిన ప్రతిధ్వని కార్యక్రమానికి మొదట్లో వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలోభాగంగా ఆయన అన్ని రంగాలకు చెందిన ప్రముఖులను ఇంటర్వ్యూ చేశారు. ఈటీవీ నిర్వహించిన మనసున మనసై అనే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. జెమిని టీవీ నిర్వహించిన ప్రజావేదిక, మాటీవీ నిర్వహించిన వేదిక, దూరదర్శన్, హైదరాబాద్ ప్రసారం చేసిన సినీ సౌరభాలు మొదలైనవి ఆయన నిర్వహించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమాలు. ఇంకా ఇంటింటి రామాయణం, గణపతి, ఎవరి గోల వారిదే, ప్రేమలు-పెళ్ళిళ్ళు, భార్యారూపవతీ శత్రుః, ఏది నిజం? అనే ధారావాహికల్లో నటించారు.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమీ నిర్వహించిన అనేక పోటీల్లో జ్యూరీ సభ్యుల్లో ఒకరిగా,అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో ఆకాశవాణి తరఫున సమీక్షకుడిగా,కృష్ణా జిల్లాలో జరిగిన తెలుగు రచయితల సమావేశంలో కీలకోపన్యాసకుడుగా వ్యవహరించారు. జాతీయ చలనచిత్ర అభివృద్ధి మండలి స్క్రిప్ట్ పరిశీలన విభాగంలో పనిచేశారు. 1996 లో జరిగిన ఇండియన్ పనోరమాలో జ్యూరీ సభ్యుడిగా ,2000లో జరిగిన ప్రపంచ తెలుగు సమావేశంలో కళలు, సంస్కృతి మీద సెమినార్ కు అధ్యక్షత వహించారు.

24ఏళ్ళకు పైగా ఆంధ్రజ్యోతి వారపత్రికకి ఆయన 'జీవనకాలం' పేరుతో ఒక శీర్షికని రాస్తూ వచ్చారు. అందరి ఆదరణ చూరగొని చాల ప్రముఖం అయిన ఈ శీర్షిక ప్రస్తుత రాజకీయాలు, సమాజంలొ జరుగుతున్న, వస్తున్న మార్పులు ని అద్దంపడుతూ ఉంటుంది. ఈ శీర్షిక తర్వాత 'వార్త' వార్త పత్రికలో కుడా వెయ్యటం జరిగింది.

'అమ్మ కడుపు చల్లగా (ఆత్మ కథ)', 'ఇడియట్', 'రుణం (నవల)','చీకటిలో చీలికలు (నవల)','సాయంకాలమైంది ', 'ఎర్ర సీత (నవల)','మారుతీయం','పిడికెడు ఆకాసం (కథ)','మళ్ళీ రైలు తప్పిపోయింది (కథ)','వెన్నెల కాటేసింది,'కాలం దాచిన కన్నీరు ','ఎలిగీలు ' మొదలైనవి మారుతీరావుగారి రచనలలో మచ్చుక్కి కొన్ని.

కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మారుతిరావుగారు చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 2019, డిసెంబరు 12న మరణించారు. ఈ బహుముఖప్రజ్ఞాశాలి మరణం తెలుగు సాహితీ ప్రపంచనికి తీరని లోటు. తెలుగుభాషకి ఈయన అందించిన సేవ చిరస్మరణీయం.

మనకోసం మారుతీరావుగారు వ్రాసిన 'వృద్ధాప్యం'

## వృద్ధాప్యానికి ఆహ్వానం:

గొల్లపూడి మారుతీరావు చమకం యజుర్వేదంలోని శ్రీరుద్రంలో ఒక భాగం. చమకం అంటే నాకెప్పుడూ చిన్న చూపే. కారణం కన్యాశుల్కం నాటకంలో గిరీశం. గిరీశం వెంకటేశంతో అంటాడు: ''మీ నాన్న ప్రతీ రోజూ దేవుడి ముందు కూర్చుని ఏం చేస్తాడనుకున్నావ్? ఓయి దేవుడా! నాకు సుఖమియ్యి. నా కోర్టు కేసు గెలిపించు. అల్లవాడి కొంపముంచు'' అంటూ దేవుడిని దేబిరిస్తాడు. 'చమే'అంటే 'నాకియ్యవయ్యా' అని అర్థం. నువ్వు కూడా నీక్కావలసినవన్నీ అడగొచ్చు. 'గేదె పెరుగూ చమే, చేగోడీ చమే' అని హితోపదేశం చేస్తాడు.

తీరా భగవంతుడంటూ కనిపిస్తే బొత్తిగా ఈ జాబితా చదవడం ఏమిటి? ఇన్ని కోరడమేమిటి? ఈ జీవితాన్ని పట్టుకు యింతగా దేబిరించే వీడికి స్వర్గం, మోక్షం ఎందుకని దేవుడు అనుకోడా? -యివన్నీ నా సందేహాలు. అయితే చమకంలో ఒకచోట -ఈ ఆలోచనలన్నింటికీ అడ్డకట్ట కట్టే విచిత్రమైన కోరిక ఉంది. ''వృద్ధం చమే, వృద్ధం చమే'' అని. ఇదేమిటి? నాకు వృద్ధినియ్యి అన్నంతవరకూ బాగానే వుంది. నాకు వృద్ధాప్యాన్ని యివ్వమని అడుగుతాడేమిటి? అని ఆశ్చర్యం. కోరికలనుంచీ, ఈ జీవితంలో సుఖాల నుంచీ బయటపడలేని జీవుడు -అలా బయటపడేసే మానసిక స్థితిని, ఆ దశని ప్రసాదించు స్వామీ -అంటూ ఆ కోరికల వెల్లువలోనే ఒక విచిత్రమైన కోరికని జతచేశాడు. అన్ని కోరికలనుంచీ విముక్తం చేసే -లేదా విరక్తిని కలిగించే వృద్ధాప్యాన్ని ప్రసాదించు -అని వేడుకోవడం బహుశా ఏ మతంలోనూ ఏ భక్తుడూ ఏ దేవుడినీ యింత పరిణతితో, యింత గంభీరమైన కోరిక కోరలేదేమో!

''ఈ మనస్సు కోతి స్వామీ! దానికి ఉన్న చాపల్యాలుల అన్నీ తీర్చు. తప్పదు. చేసేదీ లేదు. కాని ఏదో ఒకనాడు ఈ చాపల్యాలన్నింటినీ వదులుకొనే దశనీ, స్థాయినీ, వయస్సునీ -వృద్ధాప్యాన్ని ప్రసాదించు'' అంటున్నాడు జీవుడు.

వృద్ధాప్యం ఒక మజిలీ. ప్రతీ వ్యక్తీ కోరుకు న్నా కోరుకోక పోయినా తప్పనిసరిగా చేరుకునే మజిలీ. వయస్సులోని కోరికలన్నింటికీ సెలవిచ్చి, అలసిపోయిన అనుభవాలనీ, ఆరిపోయిన అనుభూతులనూ నెమరువేసుకునే చలివేంద్రం. వృద్ధాప్యం ఒక అవకాశం. వెనక్కి తిరిగి చూసుకుని చేసిన తప్పిదాలకు నవ్వుకుని, దాటిన అడ్డంకులను పరామర్శించి, ఇక దాటనక్కరలేని స్థితికి వచ్చినందుకు ప్రశాంతంగా నిట్టూర్చే ఆటవిడుపు.

ముసిలితనం కొడుకు కంటె ఒక అడుగు వెనక నడిపిస్తుంది. మనవరాలి భుజాన్ని ఆసరా చేసుకుంటుంది. జీవితమంతా కొరుకుడుపడని నిజాలతో ఆనందంగా రాజీపడేటట్టు చేస్తుంది. పిల్లలు ''నీకేం తెలీదు నాన్నా!'' అంటే కోపం రాదు. ఒక జీవితకాలాన్ని తెలీనితనానికి తాకట్టు పెట్టిన కొడుకుని చూసి నవ్వుకుంటుంది. తనకి తెలీదని పక్కకి తప్పించే తరాన్ని చూసి గర్వపడుతుంది. అవలీలగా అర్థం చేసుకుంటుంది. ''వాడికి తోచినట్టే చెయ్యనివ్వండి'' అనే భార్య హితవుకి గంభీరంగా తలవొంచుతుంది. ఏ విమర్శా అవమానం అనిపించదు. ఏ నిందకీ కోపం రాదు.

వృద్ధాప్యాన్ని అందరూ గౌరవిస్తారు. నీ జీవితకాలంలో సాధనల్ని పక్కనపెట్టి కేవలం వయస్సు కారణంగానే పెద్దరికాన్ని అంగీకరిస్తారు. అదొక అంతస్తు. అతని హితవుని నలుగురూ వింటారు. నీ ఆలోచనని గౌరవిస్తారు. దాన్ని పాటించరని అర్థమవుతున్నా కోపం రాదు. వయస్సు అర్థం చేసుకునే సంయమనాన్ని నేర్పుతుంది.

''మా రోజుల్లో...'' అని చెప్పుకోవడంలో చిన్న 'సాకు'ని వృద్ధాప్యం మప్పుతుంది. ''ఈ కాలం కుర్రాళ్ళు...'' అన్న వెక్కిరింతకి అర్హతని సంపాదించి పెడుతుంది. తన గురించి తన పెద్దలూ అలనాడు -అలాగే అనుకొని ఉంటారని అప్పుడు జ్ఞాపకం వస్తుంది.

వేసిన ప్రతీ అడుగూ తెలిసి వేసే నమ్మకాన్నిస్తుంది. చేసే ప్రతీ పనీ యిబ్బంది లేని, శ్రమ అనిపించని మార్గం వేపే ప్రయాణం చేయిస్తుంది. తన 'రేపు' క్రమక్రమంగా కురుచనయిపోతోందని అర్థమవుతూంటుంది. దక్కిన చిన్న తప్పుల్ని వృద్ధాప్యం భద్రంగా అలంకరించుకుంటుంది. ''మనకి చేతకాదు'' అని చెప్పడం పెద్ద అర్హతగా కనిపిస్తుంది. అసాధ్యానికి 'అనవసరం' అంటూ గడుసుదనం చిన్న ముసుగు వేస్తుంది. దానికి ఊతం వృద్ధాప్యం.

జీవితంలో చాలా ప్రశ్నలకు సమాధానాలు అర్థమవుతూంటాయి. ఇప్పుడా సమాధానాలకూ వేళ మించిపోయిందని అర్థమవుతుంది. ఈ సమాజంలో అవినీతి అనే కుళ్లు ఎప్పుడు తొలగుతుంది? ప్రతీక్షణం దోపిడీకి గురవుతున్న ఈ పర్యావరణం ఒక్కసారి ఎదురు తిరిగితే ఏమవుతుంది? ఏమయినా తనకేం బాధలేదు. ఆ సమయంలో తను ఉండడు. ఈ జీవిత నుంచి శలవు తీసుకోవడమే తనకి ఉపశమనం.

దేవుడు ఎక్కడ ఉంటాడు? ఎలా వుంటాడు? మృత్యువు తరువాత ఏమవుతుంది? సమాధానాలు అర్థమయే క్షణాలు దగ్గరవుతున్నాయి. చుట్టూవున్న జీవితాన్ని క్రమంగా ఖాళీ చేసుకుంటుంది వృద్ధాప్యం. చిన్నకేక తుళ్లిపడేటట్టు చేస్తుంది. చిన్న నిశ్శబ్దం ప్రశాంతంగా ఉంటుంది. ఎప్పటిలాగే తెల్లారి, వృద్ధులతో కలిసి నడిచి, రెండుముద్దల అన్నం తిని, అరగంట సేదతీరి, వేడి టీ తాగి, సాయంకాలం పార్కు బెంచీ దగ్గర ''ఈ దేశం తగలడిపోతోంద'ని తిట్టుకుని, శాంతపడి -కీళ్ల నొప్పులకు మాత్రలు మింగి, రాని నిద్రనీ, నిన్నటి జ్ఞాపకాలనీ నెమరు వేసుకోవడం -వృద్ధాప్యం వ్యసనం.

ఇప్పుడు విచారం దగ్గరకు రాదు. వెళ్లిపోయిన హితులూ, సన్నిహితులూ దిగులుగా జ్ఞాపకం వస్తారు. ముగింపు భయపెట్టదు.




MeridianSoft

Customized IT Solutions | IT Quality Assurance | Cloud Services
Infrastructure Management | Plant Engineering Services | IT Consulting

www.meridiansoft.com  614 340 3360  sales@meridiansoft.com



CELEST
Your World is Here

BOOKINGS ARE NOW OPEN FOR PHASE II

2 & 3 BHK RESIDENTIAL APARTMENTS
@ GAJUWAKA, VISAKHAPATNAM




Spread over 6 acres

Clubhouse spread over 4 floors

Air conditioned retail mall within the project

Construction in full swing

AMENITIES

Clubhouse
Swimming Pool
Gym
Kid's Play Area
Landscape Garden
24 Hours Security

FOR MORE INFORMATION PLEASE CONTACT
Phone: +91 8916160900 | Email: enquiries@thecelest.com | Website: www.thecelest.com

# కవితలు

నీవు లేని జీవనం జీవం లేని ప్రాణం!!

నీవు లేని పయనం తీరం లేని గమ్యం!!

నీవు లేని నయనం వెలుగు లేని శూన్యం!!

నీవు లేని నాడు ధరణి చుట్టూ పూర్ణిమ

చంద్రుడు తిరగడం ఆగేనా !!

నీవు లేని నేడు మనసు కడలి అలలలో అలజడి రేగే !!

నీవు లేని రేపు రేగిన అలజడి ఆపడం నీతరమా నాతరమా!!

నాడు నేడు రేపు సృష్టి మారేనా!!

**- పూర్ణిమ పమ్మల**

అమ్మంటే తెలిసింది నాకు నీకు అమ్మయ్యాక !!
అనువంతే మొదలయ్యావు నా అనువు అనువు నువ్వయ్యావు!!

పున్నమి వెన్నలలో వీచే చిరుగాలి తాకినంత మధురమైనది నీ తియ్యని స్పర్శ !!
నాకంట నీరు చూసి నీకంట నీరు వచ్చిననాడు తెలిసింది స్వచ్ఛమైన ప్రేమంటే !!
ఆలోచనే లేని నాకు నా ప్రతి ఆలోచన నువ్వయ్యావు!!
నీ చిరు హాస్యంతో నవ్వులు పూయిస్తావు!!
నాకే తెలియని వూసులు తెలిపిననాడు నా చెలిమి వయ్యావు!!
నీతో గడిపే కాలం లోకం మరిచి నా లోకం నువ్వవుతావు!!

అమ్మంటే తెలిసింది నాకు నీకు అమ్మయ్యాక !!
అనువంతే మొదలయ్యావు నా అనువు అనువు నువ్వయ్యావు!!

**- పూర్ణిమ పమ్మల**

రామ రామ రామా ఎంతటి సేవ ను ఇచ్చావు
రామ రామ రామా ఎంతటి భాగ్యాన్ని చ్చా వు

రోజు పూజ చేయాలని కోరిక నిచ్చావు
అందుకు అవసరమైన శ్రద్ధ సబూరి ఇచ్చావు
రోజు బోలెడు పూలను నా గుమ్మట్లో ఇచ్చావు
పైసా ఖర్చు లేకుండా తృప్తిగా పూజను చేస్తున్నాను
రావమ్మా లతమ్మా ఒక్కసారి చూడమ్మా
సీతా రాముల వైభోగం కనులారా చూడమ్మా
|| రామ రామ రామా ||

పూజకు నైవైద్యాన్ని చేసే చక్కని భార్య ను ఇచ్చావు
సామాగ్రిని అందించేందుకు చక్కని బిడ్డను ఇచ్చావు
నీపై పాట ను రాసేటందుకు చక్కని బుద్ధిని ఇచ్చావు
నీ పాటను పాడేటందుకు చక్కని కంఠం ఇచ్చావు
ఎవరు వినలేదు అని అనుకోకుండా నువ్వే శ్రద్ధగా విన్నావు
|| రామ రామ రామా ||

ఆనందంగా గడపడానికి చక్కని మిత్రులను ఇచ్చావు
సుఖ దుః ఖాలను చెప్పడానికి తోబుట్టువులను ఇచ్చావు
సంతోషంగా ఉండాలని ప్రార్థను చేసే అమ్మను ఇచ్చావు
పైపైకి ఎదగడానికి చేయూతనిచ్చే నాన్నను ఇచ్చావు
జీవిత నావను నడిపేటందుకు నువ్వే తోడుగ ఉన్నావు
|| రామ రామ రామా ||

దానా ధర్మము చేయడానికి ధన ధాన్యాలను ఇచ్చావు
సాయం చేయడానికి చక్కని ఆరోగ్యాన్నిచ్చావు
ధైర్యంగా బ్రతకడానికి నువ్వే రక్షకుడయ్యావు
నీ విభవం చూడడానికి సాయి టెంపుల్ ఇచ్చావు
అన్నీ ఇచ్చిన నీకు శతకోటి దండాలు
శతకోటి దండాలు శతకోటి దండాలు
|| రామ రామ రామా ||

**- సుధీర్ కొప్పరం**




NEW YORK LIFE

Neil Patel



614-495-7677

## సెల్ సుప్రభాతం

*

నాడు శ్రీవారి సుప్రభాతం
నేడు సెల్ ఫోను సుప్రభాతం
పొద్దున్నే లేస్తారు
సెల్లు చేత పడతారు

వాట్సప్పులో ఛాటింగులు
ఎఫ్బీల్లో పోస్టింగులు
ట్విట్టర్లో ట్వీటింగులు

కన్నవాళ్లు గుర్తుండరు
కట్టుకున్నోళ్లు యాది రారు
పుట్టినోళ్లు మదిలోనే మెదలరు

మెసేజ్ లు వస్తాయి
రిప్లయ్ లు వెళ్తాయి
ఈలోపే ఇంట్లో
సుప్రభాతాలు మొదలవుతాయి

నాన్న చేతిలో మొబైలు
అమ్మ చేతిలో సెల్లు
పిల్లల చేతిలో ఐప్యాడ్లు

పలకరింపులు అందులోనే
పెదవి విరుపులు దానితోనే
శుభాకాంక్షలకు అదే కొలువు
శ్రద్ధాంజలికీ అదే నెలవు

మాటైనా, పాటైనా, ఆటైనా..
అన్నింటికీ మొబైలే చిరునామా

వదినా మరదళ్ల వంట ముచ్చట్లు
బావమరుదుల ఆఫీసు అచ్చట్లు
స్నేహితుల సొల్లు కబుర్లు
ప్రేమికుల మధుర బావాలు
భార్యాభర్తల బాదరబందీలు
అన్నింటికీ కేరాఫ్ సెల్ ఫోన్లు

అప్పుడు పుస్తకమే హస్తభూషణం
ఇప్పుడు సెల్ ఫోనే చేతికి అందం

మాటల దూరం తగ్గించింది
మనుషుల మధ్య దూరం పెంచింది

ఫోన్ లో పలకరింపులే మిగిలాయి
ప్రేమబంధాలు కరువయ్యాయి
అనుబంధాలను దూరం చేసింది
ఆత్మీయతలను కరిగించేసింది
సోషల్ మీడియానే ప్రపంచమా?
అది లేకపోతే లేదు జీవితమా?

రోజూ కాసేపైనా ఫోనును పక్కన పెట్టండి
మీ వాళ్లతో మనసారా మాట్లాడండి..
ప్రేమను పంచండి
బంధాలను విడువద్దు..
అనురాగాలను వదలద్దు
మనిషినని మరువద్దు..
సెల్ వాడకానికి పెట్టండి హద్దు
అప్పుడే మీ జీవితం సుఖాంతం..
బతుకుకి పరమార్థం
శ్రీమద్రసెల్ ఫోనో.. గోవింద!

**- శ్రీలక్ష్మి గడిపర్తి**

## అమ్మా రుణం

*

మీ కల భారతమాత రక్షణ ....
మీ  భాష భారతమాత రక్షణ  ....
మీ ఆలోచన భరతమాత రక్షణ ...

అను బాంబును అల్లుకొని
అనునిత్యం ప్రమాదాల
అంచున ప్రయాణిస్తావు
అందరి సక్షేమం కోసం
అమరత్వం పొందుతావు
తూటాలతో ఆడుతావు
తుపాకిని ముద్దాడుతావు
గ్రెనేడ్ ను గిల్లుతావు

భారతమాత మోహం లో
వెలుగులను పంచేందుకు
నిరంతరం కొవ్వొత్తివై  కాలుతుంటావు
తీవ్రవాదాన్ని  పారద్రోలడం కోసం
ఆయుష్షును ఫణంగా పెట్టి ఆత్మర్పణ
మొందుతావు

నిద్ర హారాలు  మాని
నీ లక్ష్యమే ధ్యేయంగా
దేశ ప్రజల శ్రేయస్సు కోసం
దేహాన్ని ఫణంగా పెడుతావు
గుండెధైర్యంతో నీవు ప్రాణాల్ని

లెక్కచేయక శత్రుమూకలను  సంహరిస్తావు

అత్యంత ప్రమాదకరమైనది అని తెలిసిన
అలవోకగా ఎదురెలుతావు
పర్వత ప్రాంతాలలో ప్రాణాలను పణంగా
పెట్టి నీవు పహారా కాస్తుంటావు
విరామాన్ని వదిలేసి విశ్రాంతిని త్రుంచి వేసి
దేశ రక్షణకై  ప్రాణనార్పిస్తావు

కాశ్మీరు మంచును సహితం
లెక్కచేయక కవాతు తొక్కుతావు
యుద్ధ మోస్తుందంటే నీవు
ఉరకలేస్తుంటావు
ప్రాణాల్ని సైతం లెక్కచేయక
శత్రువుల్ని సంహరిస్తావు

భారతమాతను మదిలతలిచి  దేశ సేవకు
నీవు దేహాన్నర్పిస్తావు

గుండెధైర్యంతో శత్రువుల్ని వేటాడటానికి
ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల రక్షిస్తావు
తల్లితండ్రి భార్య పిల్లలనొదిలి దేహ భద్రతకై
జీవిస్తావు

మమ్ముల రక్షించడానికి
మరణమృదంగానికైనా సిద్ధమవుతావు
దేశ రక్షణకు నీవు దేహాన్ని అడ్డుపెడుతావు
శత్రు సంహారంలో సైరనై  మోగుతావు
బాకునై పొడుస్తావు తూటవై పేలుతావు

ఆత్మహుతి దాడులను
అంతమొందించటానికై

అదరకుండా బెదరకుండా
నరసింహావతారమెత్తుతావు

ఓ  త్యాగధనులారా....
మీ త్యాగం వృధా కానివ్వం మిము
చంపినా రాక్షసులను తొక్కి పాతరేస్తాం

ఆశయసాధనలో, మీరు అస్తమించినా....
మీ ఆశయసాధనకై....

యువకులంతా కదులుతాం భరతమాత
రక్షణకై చేయి చేయి కలుపుతాం..నడుం
నడుం బిగిస్తం

నర హంతక మూకలను నరికి నరికి
చంపుతాం

మరో జన్మలో సైతం
ఈ భూమినే పుడతాను !
మరో జన్మలో సైతం

సైనికునై పుట్టాలని కోరుకుంటా!!

భరత మాత రుణాన్ని తీర్చుకుంటా!!!

జోహార్ జోహార్...
వీర సైనిక అమరవీరులకు
జోహార్ జోహార్...

భారత మాత ముద్దు బిడ్డలకు

**- శ్రీనివాస్ కొంపల్లి**


Mirchi
COLUMBUS
INDIAN BAR & GRILL
195 E CAMPUS VIEW BIVD
COLUMBUS,OH 43235
(614)430-0090
mirchicolumbusohio@gmail.com
www.mirchicolumbusohio.com
CATERING
FOR ALL EVENTS
SPECIAL DISCOUNTS
FOR PARTY CATERING BULK TAKE AWAY ORDERS AND DINE IN FOR MEMBERS OF ANY NON-PROFIT ORGANISATIONS
WE DO SERVE DINE IN, CARRY OUTS,GROUP LUNCH BOXES AND PARTY ORDERS
CONTACT US FOR MORE DETAILS
BANQUET HALL AVAILABLE FOR PARTIES

# ఉగాది వేడుకలు



















# విశ్వరూపం!

జనవరి నెల. అమెరికా లో ఒహియో రాష్ట్రంలో కొలంబస్ పట్టణం.

మరీ ఏముకులు కోరికే చలి కాకపోయినా ఎప్పుడు బద్ధకంగా అనిపించేంత చలి.

అమెరికాలో సోమవారానికి అప్పుడే వీకెండ్ అయిపోయి మండే (Monday) వచ్చేసిందా అని నీరసంగా గా ఉండే మొహల్లో వీక్ డేస్ లో ఒక్కో రోజు అయిపోతూ శుక్రవారం వచ్చేసరికి తెరిపి కనపడుతుంది.

ఆఫీస్ నుంచి ఉసురూమంటూ వచ్చినా ఆ రోజు ఫ్రైడే కావటంతో వీకెండ్ అనే కొత్త ఉత్సాహం.

ప్రపంచీకరణ వల్ల వచ్చిన సుఖాలని దోసిళ్ళతో అందిపుచ్చుకుని. ఇంతలోనే వేళ్ళ సందుల్లోంచి ఎక్కడ జారిపోతుందో అనే సందిగ్ధతలో గడిపోయే జీవితానికి అలవాటు పడిపోయిన జీవితాల్లో నాదీ ఒకటి. ఆఫీస్ నుంచి బయలుదేరి, స్కూల్ బస్ దగ్గర పిల్లలని పిక్ చేసుకుని ఇంటికి చేరి, నాలుగు గుక్కలు కాఫీ తాగి, శ్రీమతి ఇంటికి ఎప్పుడు వస్తుందో అని వెయిట్ చేస్తున్నా.

చిన్నోడు iPad లో ఏవో వీడియోస్ చూస్తున్నాడు, పెద్దోడు టీవీ పెట్టుకుని ఏదో చూస్తున్నాడు చిన్నోడు అంటే చిన్నోడు కాదు, పెద్దోడంటే పెద్దోడు కాదు, చిన్నోడికి ఏడు, పెద్దోడికి తొమ్మిది వయసు.

"ఏమీ చూస్తున్నావురా టీవీ లో"

"అవెంజర్స్ — ఇన్ఫినిటీ వార్ 2" అన్నాడు తల కూడా నా వైపు తిప్పకుండా.

"ఎప్పుడు అవేనా, ఏవన్నా ఎజుకేషనల్ వీడియోస్ చూడోచుగా" వాడి స్వతంత్రం మీద నా హక్కు చూపించే ప్రయత్నం.

"బట్ ఐ లైక్ ఇట్" (but I like it) అన్నాడు, నా ఇష్టం కదా అనే అర్ధం వచ్చేలా.

"ఎందుకు ఇష్టం నీకు ఇవి, ఎప్పుడు సూపర్ హీరోస్ మూవీస్ చూస్తావ్"

"బికాస్ ఐ లైక్ థెం" (because I like them) ఇంచుమించుగా అదే సమాధానం.

"సరే, లెట్స్ టాక్" (let's talk) ఇలా అయినా వాడి ఫ్రీడమ్ ని నా చేతుల్లోకి తెచుకోవచ్చు అని.

"షూర్" (sure) అన్నాడు కానీ దృష్టి నా మాటల మీద లేదు.

ఇంకా ఇలా కాదని, వాడికి ఇష్టమైన కబుర్లే మాట్లాడదాములే అని..

"హూ ఇస్ యౌర్ సూపర్ హీరో" (who is your super hero) అడిగా.

"ఐరన్ మన్" (Iron-Man) అన్నాడు వాడు.

'అదేంట్రా, లాస్ట్ ఇయర్ ఇంకేదో చెప్పవు కదా"

"ఎస్, ఇట్ వాస్ హల్క్, ఐ లైకెడ్ హిం లాస్ట్ ఇయర్" (yes, it was Hulk, I liked him last year)

"సో ఎవెరీ ఇయర్ నీ హీరో ఫిగర్ మారిపోతుందా" అడిగా. ఆ సూపర్ హీరోస్ సినిమాలు నాకు ఎక్కవు, వాళ్ళకి మన తెలుగు సినిమాలు ఎలా ఎక్కవో అలా.

"బికాస్ థెయ్ అర్ హ్యూజ్ అండ్ థెయ్ కెన్ డు సూపర్ న్యాచురల్ థింగ్స్" (because they are huge and they can do super natural things) అన్నాడు, ఏదోటి చెప్పకపోతే వదిలేలా లేనని.

"డూ యూ థింక్ దే అరె రియల్" (do you think they are real) అడిగా నేను.

"దే కుడ్ బే" (they could be) అన్నాడు వాడు. వీళ్ళు వీళ్ళ డిప్లొమ్యాటిక్ ఆన్సర్స్ అనుకున్న నేను.

"సరే, నీ రోల్ మోడెల్ ఎవరు" వాడిని మాటల్లో దించాలని.

"వాట్ ఇస్ ఆ రోల్ మోడెల్? ఈ దొం'ట్ హ్యావ్ ఆ రోల్ మోడెల్"(what is a role model?, I don't have a role model) క్వెస్చన్ అండ్ ఆన్సర్ ఒకే సెంటెన్స్ లో చెప్పేసాడు.

"రోల్ మోడెల్ అంటే..." నేను కూడా నసిగాను. ఇంతలోనే కూడబలుక్కుని

"రోల్ మోడెల్ అంటే, సమ్వన్ యూ లైక్ టు ఫాలో ఇన్ హిస్ ఒర్ హేర్ ఫుట్స్టెప్స్, లైక్ మహాత్మా గాంధీ ఒర్ మార్టిన్ లూథర్ కింగ్, ఒర్ యౌర్ డాడ్ ఒర్ మామ్' (someone you like to follow in his or her footsteps, like Mahatma Gandhi or Martin Luther King or your dad and mom) మమ్మల్ని కూడా కలిపేసా వాడు ఇష్టపడాల్సిన క్యారెక్టర్స్ లిస్ట్ లో.

"Hmm..." అన్నాడు వాడు.

"వై డిడ్ ఉ ఆడ్ యూ అండ్ మామ్ ఇన్ దేర్" అన్నాడు వాడు. (Why did you add mom and you in there?)

నేను చిక్కుల్లో పడ్డా ఇప్పుడు ఏమి చెప్పాలో తెలీక.

"బికాస్ వీ ప్రొవైడ్ యూ గుడ్ ఎజుకేషన్, గుడ్ ఫుడ్, గుడ్ క్లోత్స్ అండ్ ఆ గుడ్ హౌస్ టు లివ్ ఇన్" (because we provide you good education, good food, good cloths and a good house to live in)

"ధాట్ ఇస్ బికాస్ యూ అరె మై పేరెంట్స్ అండ్ యూ హ్యావ్ టూ" (that is because you are my parents and you have to) అన్నాడు వాడు, అది మీ బాధ్యత కదా ఇందులో రోల్ మోడెలింగ్ ఏముంది అనే అర్ధం వచ్చేలా.

అవును నిజమే కదా, యాంత్రికమైన జీవితాల్లో పడి పిల్లలని, వాళ్ళపాటికి వాళ్ళని ఎలెక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ మీద వదిలేసి, హోమ్వర్క్ స్కూల్ ఇవి చేస్తే చాలు అనుకుంటూ రోజులు గడిపేస్తున్నాము కదా.

వీళ్ళకి రోల్ మోడెల్ ఒర్ రియల్ లైఫ్ సూపర్ హీరోస్ గురించి ఎలా చెప్పాలి అనుకుంటుండగా నాకు నా చిన్నప్పటి రోజులు సినిమా రీల్ లా కళ్ళ ముందు మెదిలాయి.

***

డాడీ కి నిడదవోలు నుంచి తణుకు బదిలీ అయ్యిన నాటి జ్ఞాపకాలు.

నాకు అప్పుడు పదేళ్లు, అయిదవ క్లాస్ అనుకుంట, అక్కకి పన్నెండు తనేమో ఏడవ క్లాస్.

చిన్నప్పటినుంచి కాన్వెంట్ చదువులు అవ్వటం వల్లనో, లేక ఇంటికి ఇంగ్లీష్ హిందూ పేపర్ వచ్చేదనో, చుట్టుపక్కల వాళ్ళ ప్రభావమో ఏమో తెలీదు కానీ, డాడీ, మమ్మీ అని పిలవటమే అలవాటు.

ఆలా వద్దు, అమ్మ, నాన్నఅనమని మమ్మల్నిబలవంతం చేసినట్టుగా గుర్తేతే లేదు. దానికి తోడు, వేరే పిల్లలు అమ్మ నాన్న అంటుంటే వింతగా ఉండేది మాకు, వాళ్ళకి మేము మమ్మీ డ్యాడీ అంటుంటే అలాగే ఉండేదేమో.

తణుకు వచ్చిన కొత్తల్లో ఒకసారి 'ఎన్ టి ఆర్' దర్శకత్వం వహించి, నటించిన 'దాన వీర శూర కర్ణ' సినిమా వచ్చింది. అప్పట్లో సినిమాలకి రీ రిలీస్ లు ఉండేవి, 'దాన వీర శూర కర్ణ' సినిమాకి మూడో రీ రిలీస్ అనుకుంట.

మమ్మీకి పాత సినిమాలు ఇష్టం, అందులో అక్కినేని నాగేశ్వర రావు పాత సినిమాలు ఎక్కువ ఇష్టం. నాకు 'ఎన్ టి ఆర్' సినిమాలంటే ఇష్టం. ఎందుకు ఇష్టంమో కూడా తెలీనంత ఇష్టం. మమ్మీ పాత సినిమాల ఇష్టాన్ని, నా 'ఎన్ టి ఆర్' సినిమాల ఇష్టాన్ని కలగలిపి 'దాన వీర శూర కర్ణ' సినిమా కి వెళ్ళాము. అయిదో క్లాస్ కాన్వెంట్ కుర్రాడికి 'దాన వీర శూర కర్ణ' సినిమా ఎలా అర్ధం అవుతుంది. తెర నిండా 'ఎన్ టి ఆర్' ని చూసిన ఆనందం, ఏమీ అర్ధం కాని అయోమయం లో సినిమా చూస్తునంత సేపూ ప్రశ్నల వర్షం. వీడితో వస్తే సినిమా చూడానివ్వడు అని మమ్మీ విసుగుతో, ఇంటికి వెళ్ళాక చెప్తాలే అని సర్ది చెప్పున్నడాడీ సహనంతో సినిమా అయ్యిందని చెప్పి ఇంటికి వచ్చాం. డాడీకి ఒక అలవాటు. పిల్లలం ఏదన్నసందేహం అడిగితే, రేపు చెప్తా ఎళ్ళుండి చెప్తా అని తప్పించుకోకుండా అప్పుడే అన్ని కూర్చోపెట్టి చెప్పేవారు. (అప్పట్లో ప్రశ్నలు కొంత లో కొంత సింపల్ గా, ఈజీగా కూడా ఉండేవేమో..?)

ఇప్పుడు సినిమా వంతు. భోజనాలు అయ్యాక అక్కని నన్ను కూర్చోపెట్టి మాకు అర్ధం అయ్యే విధంగా మహాభారతం అంతా చెప్పారు. సినిమాలో కొన్ని అంశాలే చూపించటం వల్లో, లేక డాడీ చెప్పే విధానం వల్లనో తెలీదు కానీ, చాలా బాగా అర్ధం అయ్యింది. కానీ ఒక చిక్కు ప్రశ్న.

అడగాలా వద్దా అన్నటున్న నా మొహం వంక చూసి డాడీ "అడుగు" అన్నారు.

"డాడీ, చాలా వరకు అర్ధం అయ్యినట్టే ఉంది కానీ, సినిమాలో కౌరవులు పాండవులు యుద్ధం చేసే ముందు 'ఎన్ టి ఆర్' అమాంతంగా పెద్దగా అయిపోతే, మిగిలిన వాళ్ళందరు చిన్నగా అయినట్టు అయిపోయారు ఒక్కసారిగా అంత పెద్దగా ఎలా అవుతారు, ఎందుకు అవుతారు?"

డాడీ కూడా కొంచం ఆలోచనలో పడ్డారు. సమాధానం తెలీక కాదని నా నమ్మకం, ఎలా చెప్తే సరైన సమాధానమో అనే సందిగ్ధత తప్ప.

"అమ్మాయి, ఒక గ్లాస్ మంచినీళ్ళు పట్రా" అని అక్కకి పురమాయించి ఆలోచనలో పడ్డారు. డాడీని చిక్కు ప్రశ్న వేశాడు తమ్ముడు అన్న ఆనందంలో పరుగు పరుగున వెళ్ళి గ్లాస్ నిండుగా మంచినీళ్ళు తెచ్చింది అక్క.

నాలుగు గుక్కలు తాగాక "ముందుగా మీరు అర్ధం చేసుకోవాల్సింది ఏంటంటే - ఒక మనిషి ఎత్తుని బట్టి, రంగుని బట్టి రూపం బట్టి వాళ్ళ అర్హతని ని నిర్ణయించుకోకూడదు. బాహ్య సౌందర్యం మనమీద తెలీకుండానే ఒక అభిప్రాయాన్ని కలిగిస్తుంది, కానీ దాన్ని దాటి మనిషిలోని మంచితనాన్ని చూడగలిగినప్పుడు నిజమైన అభిప్రాయాన్ని ఏర్పరుచుకోవాలి.

మహాభారతంలో అర్జునుడు తన బంధు మిత్రులతో తనాన్ని చెయ్యలా, ఎందుకు చెయ్యాలి అని సందేహ పడుతున్నప్పుడు, మానవ జీవితం యొక్క పరమార్ధం చెప్తూ, నువ్వు చేసే పనిలో నీ ప్రమేయం కన్నా దైవం నిర్ణయించినదే ఎక్కువ, ఏది మంచి, ఏది చెడ్డ, ఏది ధర్మం, ఏది అధర్మం ఇలా అనేక విషయాలని వివరించి చెప్పినప్పుడు జ్ఞానోదయం అయిన అర్జునుడి కళ్ళకి శ్రీకృష్ణుడు ఆకాశమంతా ఎత్తుగా కనపడినట్టు చూపించడానికి సినిమాలో చేసిన ప్రయత్నమే అది'

"మీరు గమనించాల్సిన విషయం ఏంటి అంటే, మనుషులు అందరు ఇంచు మించు

తరువాయి 38 లో

# ఉగాది వేడుకలు




















ఒకే పరిమాణం లో ఉంటారు, కొన్ని ఇంచులు అటు ఇటు గా, అంతే కానీ అరవై అడుగుల్లో ఒక మనిషి, అయిదు, ఆరు అడుగుల్లో మిగిలిన మనుషులు ఉండడం జరగదు. వారి విలువలు, ప్రవర్తన, వేరే మనుషుల మీద వారి మంచి ప్రభావం, వీటి బట్టే వారి విలువ కానీ, ఎత్తు, రంగు, డబ్బు ఇవి కొలమానాలు కాకూడదు"

ఏదో క్లాస్ చదువుతున్న అక్కకి కొంచం అన్నా అర్థం అయిందేమో కానీ, అయిదో క్లాస్ చదివే నాకు అసలేమీ అర్థం కాలేదు సరి కదా, అరవై అడుగుల 'ఎన్ టి ఆర్' బొమ్మ ఒక్కటే మనసులో ముద్రించుకుపోయింది.

అప్పటికి నాకు ఆయనే సూపర్ హీరో. మనసులో, గుండెలో 'విశ్వరూపం' సన్నివేశం లో చూసిన అరవై అడుగుల 'ఎన్ టి ఆర్' బొమ్మే ఫ్రింట్ పడిపోయింది.

ఇది జరిగినప్పుడు Dr.విశ్వేశ్వరరావు గారి ఇంట్లో అద్దెకు ఉండేవాళ్ళం. Dr. విశ్వేశ్వరరావు గారు ఆ ప్రాంతంలో బాగా పేరు, హస్తవాసి ఉన్నవైద్యులు.

మొక్కలు వేసుకోటానికి బాగా ప్లేస్ ఉండేది. మమ్మీకి చాలా హ్యాపీ ఆ ఇల్లు దొరకటం.

రోడ్ మీదకి వరసగా మూడు డాబా ఇళ్ళు కట్టేశారు. ఆదాయానికి ఆదాయం

మేము చివరగా ఉన్నమూడో ఇంట్లో ఒక పోర్షన్ లో అద్దెకు ఉండే వాళ్ళం.

డాబా రోడ్ కి బాగా ఎత్తులో ఉండటం వల్లనేమో రోజు డాడీ ఆఫీస్ కి స్కూటర్ తీస్తున్నప్పుడు కొంచం తడబడేవారు. రివర్స్ లో స్కూటర్ ని రోడ్ మీదకి తీసాక ఆఫీస్ కి వెళ్ళాలి కదా.

మేము అద్దెకి ఉండే డాబాకి సరిగ్గా రోడ్ కి అటువైపు ఒక బడ్డీ కొట్టు ఉండేది.

ఏవో చాకోలెట్లు వగైరా అమ్ముతుండేవాడు. బక్క పలచని ఆకారం, పేద బ్రతుక్కి మారుపేరులా ఉండేవాడు. స్కూటర్ ని రివర్స్ లో రోడ్ మీదకి తీసే ప్రయత్నంలో డాడీ పడే ఇబ్బంది చూసి ఒకరోజు కొట్టు వదిలేది వచ్చి స్కూటర్ వెనకాల సపోర్ట్ గా పట్టుకుంటే డాడీ స్లో గా స్కూటర్ ని దించుకున్నారు రోడ్ మీదకి.

"నేను అడగలేదు, నీకుగా నువ్వు వచ్చి సాయం చేశావ్, నీ పేరు?" థాంక్స్ చెప్పి చెప్పనట్టుంది డాడీ పలకరింపు.

"సూరిబాబు సార్ నా పేరు, ఆయ్" అన్నాడు. (మాట వెనకాల ఆయ్ అనటం గోదావరి యాసలో ఒక అందమైన ముగింపు వాక్యం)

"ఏమన్నా కావాలా?" ఆ సహాయానికి కూడా ప్రతిఫలం ఆశించేమో అని సంధిగ్దం లో డాడీ.

"లేదు సర్, మీరు రోజు ఇబ్బంది పడడం చూస్తున్నా, ఎదురే కదా ఉండేది, సాయం చేద్దామని... ఆయ్" నసిగాడు సూరిబాబు.

డాడీ అప్పటికే గెజిటెడ్ ఆఫీసర్, అసిస్టెంట్ డివిషనల్ ఇంజినియర్, ఎలెక్ట్రిసిటీ బోర్డ్ లో.

సూపర్ స్టార్ కృష్ణ అని ఆఫీస్ లో ఆయనతో పని చేసేవారు పెట్టుకున్న పోలిక. స్ట్రిక్ట్ ఆఫీసర్ అని పేరు. ఆయన తినడు, మమ్మల్ని తిననివ్వడు అని ఒక చెడ్డ పేరు కూడా. ఆరు అడుగులకి ఒక ఇంచి తక్కువ, గంభీరమైన రూపం, రూపం అనటం కన్నావ్యక్తిత్వం. తినడు, మమ్మల్ని తిననివ్వడు అనే వాడుక లంచం, అవినీతి గురించి అప్పుడు మాకు కొద్ది కొద్ది గా అర్థం అయ్యేది.

మనము మళ్లీ సూరిబాబు దగ్గరికి వద్దాం.

రోజు ఇదో దిన చర్యగా మారిపోయింది డాడీకి, సూరిబాబుకి.

ఎంత అంటే, ఒక్కోరోజు సూరిబాబు కొట్టు తెరవటం ఆలస్యం అయితే డ్యాడీ కూడా ఆఫీస్ కి వెళ్ళటం కాసేపు ఆలస్యం చేసేవారు.

సూరిబాబు ఏ రోజు డాడీ ని ఏ సహాయము అడగలేదు, డాడీ కూడా ఇదిగో అని ఏ సహాయం చెయ్యలేదు.

ఎప్పుడన్నా సూరిబాబు కొట్లో ఏదన్న కొనుకుందామని అడిగినా వద్దనే వారు, బయట ఫుడ్స్ మంచివి కాదు అనేవారు డాడీ. చుట్టుపక్కల పిల్లాలంతా సూరిబాబు కొట్లో ఏవోటి కొనుక్కుని తినేవాళ్ళు. రోజు వచ్చి సహాయం చేస్తున్నా ఏమీ కొనుక్కోనివ్వరెంటీ సూరిబాబు కొట్లో అని ఒక అసంతృప్తి నాకు అక్కకి.

ఇదంతా జరిగింది 1983 లో.

ఆంధ్ర ప్రదేశ్ లో ఎలెక్షన్స్ హడావిడి. 'ఎన్ టి ఆర్' – తెలుగు వాడి ఆత్మగౌరవం పేరుతో రాయకీయాల్లోకి వచ్చి రాష్ట్రమంతా విస్తృతంగా పర్యటించి ఆంధ్ర రాష్ట్ర జనాలకి భావోద్వేగమైన ఎలెక్షన్స్ కి నాంది పలికారు. జనమంతా ఒక డిఫరెంట్ మూడ్ లో ఉన్నారు.

డాడీ, మమ్మీ ఓట్లు ఇంకా నిడదవోలు లోనే ఉన్నాయి. ఊరు అయితే మారాము కానీ, ఇప్పట్లో లాగా అప్పుడు ఊరు మారంగానే ఓటు కూడా ఊరు మారే ప్రక్రియ అంత సులభం కాదు.

ఓటుకి విలువ, ప్రజాస్వామ్యానికి ఇంకా ఎక్కువ విలువ ఇచ్చే డాడీ నిడదవోలు వెళ్ళి ఓటు వేసి రావాలని నిర్ణయించుకుని, అక్కకి, నాకు కొంత డబ్బులు ఇచ్చి, జాగ్రత్త గా ఉండమని చెప్పి, మమ్మీని బజాజ్ చేతక్ స్కూటర్ మీద ఎక్కించుకుని నిడదవోలు వెళ్లారు.

మొదటి సారి వాళ్ళిద్దరూ మమ్మల్ని అలా వదిలి వెళ్ళటం. కొంచం భయం అనిపించినా ఏదో తెలీని ఆనందం, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు మేమిద్దరం హక్కుదారులైనట్టు ఏదో తెలీని ఫీలింగ్.

'ఎన్ టి ఆర్' మీద అప్పటికే వీరాభిమానం పెంచుకున్ననేను ఇంట్లోంచి రోడ్ మెదకి వచ్చి అటు ఇటు వెళ్లే వాళ్ళకి ఓట్ ఫర్ 'ఎన్ టి ఆర్' ఓట్ ఫర్ 'ఎన్ టి ఆర్' (vote for NTR) అని నానా హడావుడి చేసా, కొత్తగా వచిన స్వేచ్ఛ వాయువు గుండెల నిండా పీల్చుకుంటూ.

ఎలెక్షన్ హడావిడి సాయంత్రానికి సద్దుమణిగింది, మమ్మీ డాడీ ఇంకా ఇంటికి రాలేదు, అప్పట్లో సమాచారం ఇప్పుడంతా తేలిక కాదు కాబట్టి వాళ్ళు ఇంటికి వచ్చే వరకు వేచి చూడడమే.

ఇంతలో వాడుకోమని ఇచ్చిన డబ్బులు గుర్తుకొచ్చి. అక్కా నేను రోడ్ దాటి సూరిబాబు కొట్టుకి వెళ్ళాము.

బయటివి కొనుక్కోటం అలవాటు లేని మాకు, ఏమి కొనుక్కోవాలో అర్థం కాలేదు.

'అక్కా, ఏమీ తీసుకుందాం" అని నేను.

"నీ ఇష్టం, చాక్లేట్స్? గొట్టాలు?" కంగారుగా చెప్పింది అక్క. ఇద్దరిలో పెద్ద కదా, ఏవన్నా తప్పులు జరిగితే తనదే భాధ్యత కదా అని అక్క భయం.

మాకు తోచినవి ఏవో మేము కొనుక్కున్నాము. సూరిబాబు డాడీ కి రోజూ స్కూటర్ కి హెల్ప్ చెయ్యటం చూట్టమే కానీ, ఎప్పుడు మాట్లాడింది లేదు.

మొదటి సారి కొట్టుకి వచ్చిన మమ్మల్ని చూసి సూరిబాబు కళ్ళల్లో ఏదో ఆనంద, మొహం లో ఏదో సంతోషం.

మాకు తెలిసినవి ఏవో కొన్ని కొనుక్కుని వెళ్ళిపోతుంటే..

"పాపా, బాబు, లాటరీ టికెట్ కొంటారా" అడిగాడు సూరిబాబు

లాటరీ టికెట్ అంటే ఏంటో తెలీదు మాకు. కొట్టు గోడకీ ఒక అట్ట వేలాడుతుంది ఏవో కొన్ని దేవుడి బొమ్మలు అతికించి. కొన్ని 'ఎన్ టి ఆర్' బొమ్మలు అంటించి వాటి కింద అర్ధ రూపాయి బొమ్మ, కొన్ని 'నాగేశ్వర రావు' బొమ్మలు అంటించిన వాటి కింద పావలా బొమ్మ ఉన్నాయి.

దాని వంక చూపిస్తూ "పావలా కానీ, అర్ధ రూపాయి కానీ ఇస్తే, ఆ అట్ట మీద మీరు కోరుకున్న ఏదో ఒక బొమ్మ మీది. దాన్ని గోటితో గీకితే ఏది వస్తే అది, చాక్లేట్స్ రావచ్చు, రబ్బరు బంతి రావచ్చు, డబ్బులు కూడా రావచ్చు" సూరిబాబు కళ్ళల్లో వెలుగు.

"బాబీ, డాడీ తిడతారేమో" అక్క భయం.

"అక్కా, ఎలా తెలుస్తుంది డాడీ కి" నా అభయం.

ఏ మాటకామాటే చెప్పాలి, మధ్య తరగతి కుటుంబాల్లో ఇంట్లో ఆడపిల్ల పెద్దదైన మగపిల్లడికి ఏదో తెలీని 'ఎక్కువ' అధికారం, ధైర్యం ఉంటుంది.

"అంతే అంటావా, అయితే ఒక పావలాకి తీసుకో"

"పావలా అయితే 'నాగేశ్వర రావు', అర్ధ రూపాయి తో 'ఎన్ టి ఆర్' బొమ్మ తీసుకుందాం" అన్నాను నేను.

"సరే, ఏదో ఒకటి తొందరగా తేల్చు, ఈ లోపు డాడీ వస్తే కోప్పడతారు".

అర్ధ రూపాయి ఇచ్చి "'ఎన్ టి ఆర్' కృష్ణుడు బొమ్మ కావాలి"

సూరిబాబు సంతోషంగా అర్ధ రూపాయి తీసుకుని, గోడ మీద ఉన్న అట్ట మీద ఉన్న 'ఎన్ టి ఆర్ కృష్ణుడి' బొమ్మ మీద నేను ఇచిన అర్ధ రూపాయి బిళ్ళతో గీకాడు

సెకనులో వెయ్యోవంతులో సూరిబాబు మొహంలో నవ్వు మాయం.

ఆ బొమ్మలు గీకితే ఏముంటాయో తనకి కూడా పెద్దగా తెలిసినట్టు లేదో, లేక నా అదృష్టం బాగుందో తెలీదు కానీ, 'ఎన్ టి ఆర్' కృష్ణుడి' బొమ్మ గీకితే దానికింద పాతిక రూపాయల బొమ్మ ఉంది. అంటే మేము పాతిక రూపాయలు గెలిచినట్టన్నా మాట.

మింగలేక కక్క లేక పాతిక రూపాయిలు తీసి "ఇదిగో బాబు తీసుకో" అన్నాడు సూరిబాబు.

పట్టలేని ఆశ్చర్యం లో నేను, తీసుకోవాలో లేదో అనే సందిగ్ధం లో అక్క.

ప్రపంచాన్నిగెలిచేసినంత ఆనందంగా పాతిక రూపాయిలు తీసుకుని ఒకరి చేతిలో ఒకళ్ళం జాగర్తగా రోడ్ దాటి ఇల్లు చేరుకున్నాము.

"డాడీ ఏమంటారో" మళ్లీ అక్క భయం.

"డబ్బులు పోతే తిడతారేమో కానీ, గెలిస్తే ఎందుకు తిడతారు" మళ్లీ నా అభయం.

మా తికమక తర్జన భర్జన లో కాసేపు గడిచాక, ఇంతలో డాడీ మమ్మీ ఇంటికి చేరారు.

"ఎన్ టి ఆర్ కె ఒటేశారా" నా ప్రశ్న, ఎలెక్షన్ లో కాంగ్రెస్, తెలుగుదేశం ఇలా రెండు పార్టీలు ఉంటాయని, ఓటు అనేది పార్టీ కి వెస్తారని కూడా తెలీని వయసు, తెలిసిందల్లా ఎన్ టి ఆర్ కి ఓటు అంతే.

తరువాయి 40 లో

# Sports






























"ఓటు ఎవరికి వేసామొ అనేది చెప్ప కూడదు, అది వ్యక్తిగతం" డాడీ నుంచి టక్కున వచ్చిన సమాధానం.

"మమ్మీ, నువ్వు చెప్పు, ఎన్ టి ఆర్ కె ఒటేశారా" మమ్మీ అయిన చెప్పాక పోతుందా అని.

మమ్మీ చిన్నగా నవ్వి వూరుకుంది.

"మీ ఇద్దరు ఏమీ గొడవ పడలేదు కదా, కొట్టుకోలేదు కదా?" మమ్మీ తన ప్రశ్నలు తన ఆదుర్ద బైటపెట్టింది.

కాసేపట్లో వంట పని లో మమ్మీ బిజీ అయిపోయింది.

డాడీకి నువ్వు చెప్పు అంటే నువ్వు చెప్పు అని అక్కా నేను సైగలు చేసుకుంటున్నాము.

ఏదో జరిగిందని అర్ధమైన మమ్మీ ఇద్దరిని పిలిచి "ఏంటి మీలో మీలో సైగలు చేసుకుంటూ గొనుక్కుంటున్నారు, ఏమన్నా కోతి పనులు చేశారా మేము లేనప్పుడు"

ఇంకా ఆపుకోలేనట్టు "మమ్మీ, బాజీ సూరిబాబు కొట్లో లాటరీ టికెట్ కొన్నాడు" చెప్పేసింది అక్క.

"అవసరానికి డబ్బులు ఇచ్చి మేము ఊరు వెళ్తే మీ ఇద్దరు చేసేది ఇదా, వెళ్ళి మీ డాడీకి చెప్పండి" అంది మమ్మీ.

"అంత వీడే చేశాడు మమ్మీ" నా మీదకి నెట్టేసింది అక్క.

లాటరీ లో డబ్బులు పోయాయి అనుకుని ఉంటుందిలే అందుకే అలా అంది, మనము డబ్బులు గెలిచాము కదా, ఇది నా ధీమా.

కూడబలుక్కుని డాడీ దగ్గరికి వెళ్ళాము. "డాడీ, మరీ..." సాగదీసింది అక్క.

"చెప్పు అమ్మాయ్" హెచ్చు తగ్గులు లేని స్వరంలో డాడీ

"మీరు ఓటు వెయ్యటానికి నిడదవోలు వెళ్ళినప్పుడు, బాజీ సూరిబాబు కొట్లో..."

"బయటివి తినొద్దు, ఆరోగ్యానికి మంచిది కాదు అని చెప్పాం కదా మీకు చాలా సార్లు"

"అయినా మమ్మీ చేసినవి ఉన్నాయిగా ఇంట్లో, ఎందుకు అవి కొనుక్కోటం" ఎప్పుడు చెప్పేది మళ్లీ చెప్పారు.

"బాజీ లాటరీ టికెట్ కొన్నాడు" అక్క.టక్కున చెప్పేసింది ఇంకా అప్పుకోలేక.

డాడీ నా వంక చూసారు, నేను ఏమాత్రం తొణక లేదు, బెణక లేదు, డబ్బులు గెలిచాము కాబట్టి మనకి తిట్లు పడవు అని నమ్మకం.

అదే నమ్మకం తో జేబులోంచి పాతిక రూపాయలు తీసి గాల్లో ఊపుతూ "అర్ధ రూపాయి పెట్టి టికెట్ కొంటె పాతిక రూపాయిలు వచ్చాయి"

ఒక నిముషం కొంచం ఆలోచించి తరవాత "బాజీ, వెళ్ళి సూరిబాబు ని నేను రమ్మన్నా అని చెప్పు" ఆయన మామూలుగానే చెప్పినా నాకు హుకుం జారీ చేసినట్టు అనిపించింది. ఏదన్న తప్పు జరిగిందా అని అనుమానం వచ్చినా అదేమయి ఉంటుందో అర్ధం కాలేదు

ఎందుకు పిలవమన్నారో అస్సలు తెలీని నేను, వెళ్ళి సూరిబాబు తో డాడీ పిలుస్తున్నారు అని చెప్పా.

"కొట్టు కాసేపట్లో కట్టెస్తాను, కట్టేసాక వస్తా, నువ్వెళ్ళు బాబు" అన్నాడు సూరిబాబు.

మళ్లీ ఇంతలోనే ఏమనుకున్నాడో, కొట్లో గుడ్డి దీపం ఆర్పేసి, షటర్ దించేసి "బాబు, పద" అన్నాడు.

ఎప్పుడు స్కూటర్ దిగడానికి హెల్ప్ చెయ్యటమే కానీ ఇంటి మొహం ఎప్పుడు చూడని సూరిబాబు గుమ్మం వరకు వచ్చి ఆగిపోయాడు.

"లోనకి రా సూరిబాబు, వచ్చి కూర్చో" అన్నారు డాడీ.

"పర్లేదు చెప్పండి సర్" అన్నాడు సూరిబాబు.

"ముందు లోనకి వచ్చి కూర్చో" మళ్లీ చెప్పారు డాడీ.

ఇబ్బంది పడుతూనే లోనకి వచ్చి కుర్చీ అంచున కూర్చున్నాడు మొహమాతపడుతూ.

"బాజీ, ఇలా రా" అని నన్ను పిలిచారు

అసలేమీ అర్ధం కావట్లేదు నాకు, అక్కకి.

"ఆ డబ్బులు ఇలా ఇవ్వు" అన్నారు. ఎందుకో తెలీకాపోయినా పాకెట్ లోంచి పాతిక రూపాయలు తీసి ఇచ్చా.

"సూరిబాబు, ఇదిగో నీ డబ్బులు, టికెట్ కొనటానికి ఇచ్చిన అర్ధ రూపాయి వాడికి ఇచెయ్యి" అన్నారు.

ఒకపక్క ఆనందం, ఇంకో పక్క భయ పడుతూనే నిక్కరు జేబులో ఉన్నచిల్లరలో వెతికి రెండు పావలాలు తీసి ఇచ్చాడు సూరిబాబు.

ఎక్కడ లేని కోపం వచ్చేసింది నాకు డాడీ మీద, ఇదేంటి గెలిస్తే ఆనంద పడకుండా డబ్బులు వెనక్కి ఇచ్చేసారు అని.

"సూరిబాబు, నువ్వు ఇంటికి బయల్దేరు, తరవాత మాట్లాడత నీతో" అన్నారు

"సరే సర్" అని ఆనందంగా ఇంటికి బయలుదేరాడు. ఎందుకో నాకాస్సలు అర్ధం కాలేదు.

"డిన్నర్ రెడీ అయిందేమో కనుక్కో మమ్మీని" అన్నారు కోపంగా ఉడుక్కుంటున్ననాతో.

"నాకు ఆకలిగా లేదు" అని వెళ్ళి పడుకున్నా, రాత్రంతా కోపం, ఏడుపు, బాధ. ఉక్రోషం.

మధ్యలో అక్క, మమ్మీ వచ్చి సముదాయించినా ఆపుకోలేని కోపం డాడీ మీద.

***

ఆకాశపు వరండాలో సూర్యుడు వెలుగుతో కాళ్ళాపు జల్లినట్టు భళ్ళున తెల్లరింది.

కోపంతో పడుకున్నోడు కోపం గానే నిద్ర లేస్తాడేమో, నేను ఇక కోపం గానే ఉన్నా.

డాడీ ఆఫీస్ కి వెళ్ళటానికి రెడీ అవుతూంటే, మమ్మీ మాటలు వినపడ్డాయి. నా గురించే అని నా నమ్మకం! చెవులు రిక్కించి విన్నా.

"చిన పిల్లాడు, ఏదో సరదాకి తెలీకో ఏదో టికెట్ కొన్నాడు, వదిలేసి ఉండొచ్చుగా, డబ్బులు గెలిచిన సంతోషం కూడా లేకుండా చేశారు వాడికి"

"విజయ, ఏంటి నువ్వు కూడా, వాడంటే చిన్న పిల్లాడు" అన్నారు డాడీ

"ఏంటి నువ్వు కూడా అని నన్ను అడుగుతారెంటి, ఏమంత తప్పు చేశాడు వాడు" అని మమ్మీ

"విజయ, ముందుగా వాడికి నేర్పాలనుకున్నది, జీవితం లో ఏది కష్టపడకుండా దొరకదు అని, అర్ధ రూపాయి లాటరీ కొంటె పాతిక రూపాయలు తేలికగా వస్తాయి అనుకునే వాడికి రేపు పెద్దయ్యాక అన్ని చాలా తేలికగా, ఫ్రీ గా దొరికేస్తాయి అని అనిపించకూడదు. ఇవాళ లాటరీ, రేపు జూదంలో పది పెడితే వంద వస్తాయి అనుకూనేలా మన పిల్లలు అనుకోకూడదు, అవ్వకూడదు. ఈ వయసులో ఇది నేర్పించకపోతే ముందు ముందు నేర్పించటం ఇంకా కష్టం అవుతుంది.

రెండోది, అసలుది, సూరిబాబు పరిస్థితి గమనించావా, చిన్నబడ్డీ కొట్టు పెట్టుకుని కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు

, రోజంతా అమ్మితే మిగిలే చిల్లరతో తన ఇల్లు గడవాలి. రోజు నాకు స్కూటర్ తీసెప్పుడు సహాయం చేస్తున్నదుకు నేను ఎదోటి ఇవ్వొచ్చు, కానీ అది తన ఆత్మాభిమానాన్ని కించపరిచినట్టు ఉంటుంది అని ఇవ్వలేదు. మన పిల్లలు ఎప్పుడు తన కొట్లో ఏది కొనుక్కోలేదు, బయట అమ్మేవిమంచివి కాదని మనమే ఏనాడూ కొననివ్వలేదు.

ఇప్పుడు ఉన్న ఫలంగా అర్ధ రూపాయి పెట్టి కొన్నటికెట్ కి పాతిక రూపాయలు పోతే ఎన్నిరోజులు వాళ్ల కుటుంబం పస్తులు ఉండాలో తెలుసా నీకు? టికెట్ కొనటానికి ఇచ్చిన అర్ధ రూపాయి వెనక్కి ఇవ్వటానికే రోజంతా అమ్మగా వచ్చిన చిల్లరలో నుంచి వెతికి వెతికి రెండు పావలాలు ఇచ్చాడు. అలాంటి వాడు పాతిక రూపాయలు పోగొట్టుకుంటే అతని పరిస్థితి ఎంతో అర్ధం చేసుకో. నెల నెల టంచనుగా జీతం వచ్చే మనకే పాతిక అంటే చాలా ఎక్కువ, నెలకు సరిపడా కూరగాయలకి వెచ్చలకి సరిపోయేంత, మరి సూరిబాబుకి?

"నిజమేనండి, నేను అంత దూరం ఆలోచించలేదు" అంది మమ్మీ

చెవులు రిక్కించి అంతా వింటున్న నాకు ఒక్కసారిగా నిద్ర మత్తు వదిలి పోయింది.

ఆసాంతం నాకు డాడీ 60 అడుగుల విశ్వరూపంలా కనిపించారు, డాడీ ఆలోచనలో ఇంత లోతు ఉందా, ఇంత ఆలోచన ఉందా? ఇంత ఆశయం ఉందా ? ఇంత గొప్పగా ఆలోచిస్తారా డాడీ అని అనిపించి.

ఆ రోజే నాకు స్పష్టంగా అర్ధం అయ్యింది, సినిమాల్లో ఉండేవి కేవలం సృష్టించిన పాత్రలని, అసలైన హీరోలు ఉండేది నిజ జీవితంలో అని.

అందుకే మా డాడీ ఏ నా హీరో, నిజ జీవితం లో మా డాడీ ఏ నేను చూసిన మొదటి విశ్వరూపం!

***

ఇంతలో ఫోన్ రింగ్ అయితే ఈ లోకం లోకి వచ్చి పడ్డా. ఆదివారం అక్షర మాల కార్యక్రమానికి రమ్మని మిత్రుడు కాళీ

ప్రసాద్ నుంచి ఆ ఫోన్ .

మనసుల్లో మానవత్వపు తడి విలువని చూపించిన మా డాడీ నాకు సూపర్ హీరొ, నా విశ్వరూపం అని, సినిమాల్లో సూపర్ న్యాచురల్ థింగ్స్ చేసేవాళ్ళు హీరోస్ కాదు, నిజ జీవితం లో న్యాచురల్ థింగ్స్ చేసేవాళ్ళు అసలైన సూపర్ హీరోస్ అని నా కొడుక్కి ఎలా చెప్పాలో తెలీని సంధిగ్ధం లో బుర్ర గోక్కుంటూ వీక్ఎండ్ కి శ్రీకారం చుట్టా.

**- శ్రీకాంత్ పోతినేని**

# ఒక నీతి కధ

## ఓపిక తో చదవండి

"ఏమండీ, రాత్రి మామయ్యగారు ఫోన్ చేశారు- మీరెప్పుడొస్తారని. మీరేమో నా సెల్ నంబరు ఇచ్చారు. వాళ్ళు నాకే చేస్తున్నారు. మీ నంబరివ్వచ్చు కదా" హాల్లో కూర్చుని పేపర్ చదువుతున్న మాధవ దగ్గరకు కాఫీ తీసుకుని వస్తూ అంది రజని. ఆమె దగ్గర నుండి కప్పు అందుకుని మళ్ళీ పేపర్లో తల దూర్చిన భర్తతో "ఏంటండీ, ఏం మాట్లాడరు... ఏమాలోచించారు, వాళ్ళ విషయం గురించి. ఇలా మీరేమీ మాట్లాడకుండా ఉంటే వాళ్ళు రోజూ ఫోన్ చేస్తూనే ఉంటారు. ఊరికే నాన్చక ఏదో ఒకటి తేల్చండి" అంది.

ఇవాళ ఆదివారం. ఈ విషయం గురించి ఏదో ఒకటి తేల్చేయాలని బాగా ప్రిపేరయి ఉంది తను. పేపర్లో నుంచి తల పైకెత్తి "ఇందులో తేల్చేదేముందోయ్, అమ్మా నాన్నా 'ఇక ఆ పల్లెటూళ్ళో ఒంటరిగా ఉండలేం, ఇక్కడకు వచ్చేస్తా'మంటున్నారు, అంతేకదా! పెద్ద వయసయ్యాక కొడుకు దగ్గరే కదా ఉండాలి. వాళ్ళేదో అడగకూడని విషయమేదో అడిగినట్లు మాట్లాడతావేంటీ" అన్నాడు.

అతని మాటలు విని అక్కడే సోఫాలో కూర్చుని టీవీ చూస్తున్న పిల్లలు ' 'ఏంటీ, తాతయ్య, నానమ్మ ఇక్కడకే వచ్చేస్తున్నారా, భలేభలే! తాతయ్య కథలు చాలా బాగా చెపుతాడు. నానమ్మయితే మాకు స్నానం చేయిస్తుంది, అన్నం తినిపిస్తుంది.

ఇంక రోజూ మేం తాతయ్యా నానమ్మ దగ్గరే పడుకుంటాం. తొందరగా రమ్మనండి డాడీ" అంటూ వాళ్ళ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పిల్లలు కూడా అలా అనటంతో కోపం వచ్చింది రజనికి. "చాల్లే నోరు ముయ్యండి, వాళ్ళ దగ్గరైతే మీ వేషాలన్నీ సాగుతాయని మీ సంతోషం" అని భర్త వైపు తిరిగి, "ఏంటండీ రానిచ్చేది, ఇక్కడ మనమెలా ఉంటున్నాం, మీ అమ్మా నాన్నా ఎలా ఉంటారు?

ఆ పల్లెటూరి మాటలూ, చేతలూ ఎలా ఉంటాయో మీకు తెలుసుగా! మనింటికి పెద్దపెద్ద వాళ్ళందరూ వస్తారు. వాళ్ళు వీళ్ళని చూస్తే ఏమనుకుంటారు. పోయినసారి మనింట్లో ఫంక్షన్కి వచ్చినప్పుడు మీ అమ్మని చూసి మీ మేనేజరుగారి భార్య ఏమందో తెలుసా... '

ఈవిడ మీ అత్తగారా! నేను మీ వంటమనిషనుకున్నాను' అంది. నాకు తల కొట్టేసినట్లయింది. కావాలంటే ఆ పల్లెటూళ్ళోనే ఉండమనండి.

కావాల్సినంతమంది పనివాళ్ళని పెడదాం. లేదా ఇక్కడికే వస్తామంటే ఏ ఓల్డేజ్హోమ్లోనైనా చేర్పించండి. డబ్బెంతైనా కట్టగల స్తోమత మనకుందిగా. అంతేకానీ, ఇక్కడకు మాత్రం తీసుకొస్తానని అనకండి" అంది. ఆమె మాటలు పూర్తి అయ్యీ కాకముందే "ఇక ఆపుతావా నీ గోల.

ఏంటీ, మాట్లాడితే మా అమ్మానాన్నలను పల్లెటూరివాళ్ళంటావు. అలాగైతే నేనూ పల్లెటూరివాణ్ణేగా, నువ్వు మాత్రం పల్లెటూరిదానివి కాదా? కాకపోతే సిటీలో మీ బాబాయి ఉండటంతో నువ్వూ మీ అన్నా అక్కడ చదువు వెలగబెట్టారు. మీ అమ్మానాన్నా పల్లెటూరివాళ్ళు కాదా? మన పెళ్ళప్పుడు వాళ్ళుమాత్రం ఎలా ఉన్నారు?

మీ అన్నయ్యకు ఉద్యోగమొచ్చి పెళ్ళయ్యాక వాళ్ళని తనతో తీసుకెళ్ళటంతో కొంచెం సిటీలైఫ్ వాళ్ళకి అలవాటైంది.నేనే ఇన్ని రోజులూ అశ్రద్ధ చేశాను. మావాళ్ళని కూడా అప్పుడే తెచ్చుంటే బాగానే ఉండేది. మా అమ్మేదో మొహమాటానికి 'ఇప్పుడే మీ దగ్గరకెందుకులేరా! రేపు చేసుకోగలిగే ఓపిక లేనిరోజున ఎలాగూ మీ దగ్గరికే రావాలిగా' అన్నదని, '

ఔను అత్తయ్యగారూ, మీరెప్పుడు రావాలనుకుంటే అప్పుడు రావచ్చు- తొందరేముంది! పైగా ఇక్కడ ఇంత మంచి వాతావరణంలో ఉండే మీరు, ఆ సిటీలో ఇరుకు అద్దె ఇళ్ళలో ఉండలేరు. మీ అబ్బాయి ఇల్లు కట్టాలనే ఆలోచనలో ఉన్నారు కూడా! మన సొంతిల్లయితే ఏ సమస్యా ఉండదు' అంటూ వాళ్ళని రానీకుండా అడ్డుపుల్ల వేశావు. ఇప్పుడు వాళ్ళు చేసుకోలేని పరిస్థితిలో ఉండి వస్తామంటుంటే ఇప్పుడు కూడా వద్దంటున్నావు. ఇంత పెద్ద ఇంట్లో వాళ్ళు ఒక గదిలో ఉంటే నీకేమైనా అడ్డమా! అన్నిటికీ పనివాళ్ళు ఉన్నారు. నువ్వేదో వాళ్ళకి బండచాకిరి చేయాలన్నట్లు మాట్లాడుతున్నావు. పైగా ఓల్డేజ్హోమ్లో చేర్చమని ఉచిత సలహాలు ఇస్తున్నావా? నేను వాళ్ళ కన్నకొడుకును. నీకు ఇష్టం ఉన్నా లేకపోయినా, నా తల్లిదండ్రులు నా దగ్గరే ఉండాలి, ఉంటారు కూడా.

రేపు ముసలిదానివయ్యాక నువ్వు ఉందువుగానీలే ఓల్డేజ్హోమ్లో" అంటూ లేచి వెళ్ళి షర్ట్ వేసుకుని బయటికెళ్ళిపోయాడు కోపంగా.

భర్త తన మాట కాదనటంతో ఏం చేయాలో అర్థంకాలేదామెకి. ఇక ఏ విధంగా చెప్పినా అతన్ని మార్చటం కుదరదని తెలిసిపోయింది.

పైగా పిల్లలు కూడా తండ్రినే సపోర్ట్ చేయటంతో తన మాటనెలా నెగ్గించుకోవాలో తోచలేదు. అత్తగారూ, మామగారూ మంచివాళ్ళే కానీ, కలిసుంటే తప్పక తేడాలొస్తాయనీ తగవులౌతాయనీ భయం. తన క్లోజ్ఫ్రెండ్ సుభద్ర అలా జరిగే, గొడవలు తీవ్రమై ఆత్మహత్య చేసుకుంది. దాంతో ఆ భయమింకా బలపడింది. చివరికి పల్లెటూరివాళ్ళని ఏదో వంక చెప్పి వాళ్ళను రాకుండా చేద్దామన్నా కుదరలేదు. పైగా భర్తకి కూడా అమ్మానాన్నలంటే ఒకింత ప్రేమ ఎక్కువే. కొడుకు ఇల్లు కట్టేటప్పుడూ ఇతరత్రా అవసరాలపుడూ అతను అడగకుండానే డబ్బులూ బంగారం అంతా ఇచ్చేశారు. అప్పుడప్పుడూ వచ్చి నాల్రోజులుండి వెళ్ళేవాళ్ళు. ఇక ఇప్పుడు పూర్తిగా వచ్చేయాలని నిర్ణయించుకున్నారు. ఆలోచించుకుంటూనే వంట ప్రయత్నంలో పడింది. మధ్యాహ్నం భోజనాల దగ్గర కానీ రాత్రికి కానీ ఇద్దరూ ఏం మాట్లాడుకోలేదు.

తెల్లారిపొద్దున లేచి తయారవుతున్న భర్తను 'ఎక్కడికి' అని అడుగుదామనిపించి కూడా అహం అడ్డొచ్చి 'ఆయనే చెపుతార్లే' అనుకుని కిచెన్లోకి వెళ్ళి కాఫీ కలిపి తెచ్చి ఇచ్చింది.

కాఫీ అందుకుని "రజనీ, నేను వీరాపురం వెళ్తున్నాను. పొలం కౌలు, ఇంటి గురించీ మాట్లాడి అన్నీ సర్దుకుని అమ్మానాన్నలను తీసుకుని సాయంత్రానికల్లా వస్తాను" అంటూ, ఆమె సమాధానం చెప్పేలోపునే కారు దగ్గరకెళ్ళిపోయాడు. ఆమెకు అతన్ని ఆపలేకపోయానని ఉక్రోషం ఎక్కువై దుఃఖంగా మారింది.

కాసేపటికి తన బాధనెవరితోనైనా పంచుకోవాలనిపించింది.

వెంటనే సెల్ తీసుకుని అన్నకు ఫోన్ చేసింది. ఆమె అన్న వినోద్ నాలుగైదు సిటీలలో జాబ్ చేసి, చివరికి ఢిల్లీలో స్థిరపడ్డాడు. వెళ్ళి సంవత్సరమైంది. పెద్ద ఇంజనీర్గా బాగా సంపాదిస్తున్నాడు. తమని రమ్మని చాలాసార్లు ఫోన్ చేశాడు కానీ వెళ్ళటానికి కుదరలేదు.

అమ్మానాన్నలను చూడటానికైనా ఈ సమ్మర్లో వెళ్ళాలని అనుకుంటోంది. ఫోన్ రింగ్ మొత్తం అయిపోయింది- వినోద్ ఫోన్ తీయలేదు. అమ్మావాళ్ళకి చేద్దామంటే వాళ్ళకి ఫోన్ లేదు. అన్నయ్య ఫోన్లోనుండే మాట్లాడతారు. 'ఒక ఫోన్ తీసుకోవచ్చు కదమ్మా' అంటే, 'అదంతా మాకు తెలియదమ్మా. ఇక్కడ అంతా హిందీ కదా... అన్నయ్య ఉన్నాడుగా అంటుంది.' ఇంతలో ఫోన్ మోగింది. చూస్తే అన్నయ్యే! ఫోనెత్తగానే "రజనీ, నేను వేరేచోట మీటింగ్లో ఉన్నారా. సాయంత్రం నేనే ఫోన్ చేస్తాను. ఉంటాను" అంటూ హడావుడిగా పెట్టేశాడు. 'అయ్యో, అన్నయ్యతో మాట్లాడటానికి కూడా కుదరలేదే' అని నిట్టూరుస్తూ పిల్లల్ని స్కూలుకి తయారుచేయటానికి లేచింది. సాయంత్రమయింది. పిల్లలు స్కూలు నుంచి వచ్చాక, వాళ్ళకి స్నాక్స్ పెట్టి, పాలు ఇచ్చి, టీవీ దగ్గర కూర్చుంది. రాత్రి ఎనిమిది గంటలైంది. మాధవవాళ్ళు వచ్చేసరికి ఎదురెళ్ళి అత్తగారి చేతిలోని బ్యాగు తీసుకుని "బాగున్నారా అత్తయ్యగారూ, ఆరోగ్యం బాగుందా మామయ్యగారూ" అంది రజని- తన మనసులోని భావం ముఖంలో కనపడనీయకుండా. పిల్లలు సంతోషంగా పరిగెత్తుకుంటూ వచ్చి "తాతయ్యా, నానమ్మా" అంటూ వాళ్ళని వాటేసుకున్నారు.

అమ్మా నాన్నా వచ్చినపుడు భార్య 'ఏ మూడ్లో, ఎలా ఉంటుందో' అని భయపడుతున్న మాధవ తేలికగా ఊపిరి పీల్చుకున్నాడు. స్నానం చేసి వస్తానని బెడ్రూమ్లోకి వెళ్ళాడు. అత్తమామలకు వాళ్ళ రూమ్ చూపించి బాత్రూమ్లో గీజర్ ఆన్ చేసింది. "అత్తయ్యగారూ, మీరూ మామయ్యగారూ

స్నానం చేసి రండి. ఈలోపు నేను భోజనాలు రెడీ చెస్తాను" అంది. "అలాగేనమ్మా. మేము వస్తాములే, నువ్వెళ్ళి పనిచూసుకో" అంది మాధవ తల్లి సీతమ్మ. అందరూ మాట్లాడుకుంటూ భోంచేసి, పడుకునేసరికి పదకొండయింది.

తెల్లవారుజామున ఐదున్నర గంటల సమయంలో అందరూ మంచి నిద్రలో ఉన్నారు. కాలింగ్బెల్ అదే పనిగా మోగుతోంది.

'ఈ టైములో ఎవరై ఉంటారబ్బా' అనుకుంటూ నిద్రకళ్ళతో వచ్చి తలుపు తీసింది. ఎదురుగా ఉన్న తల్లిదండ్రులను చూడగానే, ఆమె నిద్రమత్తంతా ఎగిరిపోయింది.

ఆమె వెనుకే వచ్చిన మాధవ ఆశ్చర్యపోయినా "బాగున్నారా మామయ్యగారూ, అత్తయ్యగారూ" అంటూ వారిని పలకరించి, "ముందు లోపలికి రండి, చలిగా ఉంది" అని, "ఏంటలాగే నిలబడిపోయావు రజనీ, ముందు త్వరగా వెళ్ళి మీ అమ్మకీ నాన్నగారికీ కాఫీ కలిపి తీసుకురా త్వరగా" అన్నాడు.

"రా అమ్మా, రండి నాన్నా" అంటూ వాళ్ళ దగ్గర బ్యాగులు తీసుకుని పక్కనపెట్టి, తలుపులు మూసి కిచెన్లోకి వెళ్ళింది.

పెందలాడే లేచే అలవాటున్న మాధవ తల్లిదండ్రులు కూడా కాలింగ్బెల్ మోతకి లేచి హాల్లోకి వచ్చారు. అందరి పలకరింపులయ్యేసరికి రజని అందరికీ కాఫీ తెచ్చి ఇచ్చింది. 'వీళ్ళేంటి ఇంత సడెన్గా వచ్చారు. మా అమ్మా నాన్నా విషయం గురించి ఏమైనా మాట్లాడటానికి రజనీనే ఫోన్చేసి పిలిపించి ఉంటుందా?'- అని ఒక నిమిషం సందేహపడ్డాడు మాధవ. కానీ ఆమె ముఖం చూస్తే ఆమెకు కూడా వాళ్ళ రాక గురించి తెలియదని అర్థమైంది.

మౌనంగా కాఫీ తాగుతున్న అత్తమామలను గమనించాడు. కొంచెం తేడాగా కనిపించారతనికి. ఇదివరకున్న సంతోషం, కళా, కాంతి వాళ్ళ ముఖాల్లో కనిపించటంలేదు. అతనికన్నా ముందుగానే, తల్లిదండ్రులను చూసిన మరునిమిషంలోనే వాళ్ళ ముఖాల్లోని తేడాని గమనించేసింది రజని. ఎంతైనా కూతురు గదా! "వదినగారూ, అంత దూరంనుండి మీ ఇద్దరే వచ్చారా!" అని ఆశ్చర్యంగా అడిగింది సీతమ్మ. "లేదొదినగారూ, మాతో వినోద్ వచ్చాడు. వాడికి బెంగళూరులో ఏవో మీటింగులు ఉన్నాయట. వెళ్తున్నానన్నాడు. 'మేమూ వస్తాంరా, అమ్మాయి దగ్గరికి' అంటే తీసుకొచ్చాడు. మమ్మల్ని ఆటో ఎక్కించి, వాడు ఎయిర్పోర్ట్కెళ్ళాడు" అంది. "అన్నయ్య వచ్చాడా... అయితే ఇక్కడకి రాడటనా?" కోపంగా అంది రజని. "లేదమ్మా, ఎల్లుండి వస్తాడు. ఆరోజు రాత్రికి మళ్ళీ వెళ్ళిపోతాం ముగ్గురమూ" అంది రజని తల్లి సావిత్రమ్మ. "అదేంటమ్మా, అంత దూరం నుండి వచ్చి ఒక్క పదిరోజులైనా ఉండకుండా ఎలా వెళ్తారు? మళ్ళీ మీరెప్పుడో వస్తారు. అదేం కుదరదు, అన్నయ్యను రానీ, నేనడుగుతాను" అంది. "వద్దమ్మా, అడగొద్దు. అన్నయ్య తోడు లేకుండా మేం ఒక్కళ్ళమూ మళ్ళీ అంత దూరం వెళ్ళలేంగా... అందుకని వెళతాంలే" అంటూ కళ్ళు తుడుచుకుంటున్న తల్లిని చూసి, ఏదో జరిగిందని అర్థమైంది రజనీకి.

మాధవ, పిల్లలు వెళ్ళిపోయాక తల్లితో మాట్లాడి ఏం జరిగిందో తెలుసుకోవాలనుకుంది. అందరూ వెళ్ళిపోయాక తల్లి గదిలోకి వెళ్ళింది. అక్కడే అత్తమామలు కూడా ఉండేసరికి, కాసేపు మాట్లాడి వచ్చేసింది. ఇక మధ్యాహ్నం భోజనాలప్పుడూ తరవాత కూడా వాళ్ళ నలుగురూ మాట్లాడుకుంటూనే ఉన్నారు. ఇలా రాత్రి వరకూ కుదరలేదు. రాత్రి భోజనాలయిన తరవాత మాధవ, పిల్లలు- అత్తమామల గదిలోకెళ్ళారు. అప్పుడు తల్లిదండ్రుల గదిలోకెళ్ళింది. తల్లి ఒక్కతే ఉంది. "నాన్న ఏరమ్మా?" అంది.

"మీ అత్తయ్యగారి గదిలోకెళ్ళారమ్మా. అబ్బాయి పిల్లలూ కూడా అక్కడే ఉన్నారుగా- మాట్లాడుతున్నారు." సరే, నాన్న లేకపోయినా ఫరవాలేదులే అనుకుని "అమ్మా, నువ్వూ నాన్నా అలా ఉన్నారేంటి? ఉదయం నుండీ ఈ విషయం అడగాలని ఎంత తపనపడ్డా మాట్లాడటానికి కుదరలేదు. ఏం జరిగిందమ్మా, చెప్పవా" అంది. కూతురలా అడిగేసరికి ఆ తల్లికి దుఃఖం ఆగలేదు. గుండెలవిసేలా రోదిస్తున్న తల్లిని ఎలా ఓదార్చాలో తెలియలేదు రజనీకి. తన కళ్ళవెంట నీళ్ళొచ్చేశాయి. కొంతసేపటికి "ఏం చెప్పను తల్లీ, మీ వదిన చాలా మారిపోయింది ఢిల్లీ వెళ్ళాక. ఇప్పుడు, ఇన్నాళ్ళకి- మీ వదినకి మేమూ మా మాటలూ చేతలూ నచ్చటం లేదు. ఇంటికి పెద్దపెద్ద ఆఫీసర్లూ కలెక్టర్లూ వస్తారట. పార్టీలు జరుగుతాయట. వాళ్ళల్లో మేముంటే బాగోదట. ఏం చెప్పిందో, ఏం చేసిందో వాడిని కూడా మార్చేసింది. ఆరునెలలక్రితం మమ్మల్ని ఓల్డేజ్హోమ్లో చేర్పించారు. అప్పటి నుండి అక్కడే ఉంటున్నాం. నిన్ను చూడాలని ఉందని ఎప్పటినుంచో అడుగుతుంటే, ఇప్పుడు వాడు పనిమీద ఇటు వస్తూ మమ్మల్ని తీసుకొచ్చాడు. రేపు వెళ్ళేటపుడు ఢిల్లీలో దిగగానే మమ్మల్ని హోమ్లో వదిలేసి, వాడు ఇంటికి వెళ్ళిపోతాడు. ఏ జన్మలో ఏ పాపం చేశామోనమ్మా, దేవుడు మా నుదుటన ఇలా రాశాడు. చూడమ్మా రజనీ, ఎంతో ఆశతో బిడ్డల్ని కనీ, మరెంతో ప్రేమతో వాళ్ళని పెంచీ పెద్దచేసి, చదివించి, వాళ్ళు మంచి స్థితిలో ఉంటే చూసి ఆనందిస్తారు. పెళ్ళిచేసి వాళ్ళ పిల్లా పాపలతో ఆడుకుంటూ, కొడుకు దగ్గరే కన్ను మూయాలని కోరుకుంటారు ఏ తల్లిదండ్రులయినా. కానీ, కొడుక్కి పెళ్ళిచేసి, కొడుకుని కోడలి చేతికప్పగిస్తే వాడు భార్య చేతిలో కీలుబొమ్మగా మారి, తమను నిరాదరిస్తే ఆ తల్లిదండ్రులు పడే బాధా వేదనా ఎలా ఉంటుందో అనుభవించేవారికే తెలుస్తుంది. వాళ్ళ దుఃఖాన్నెవరూ తీర్చలేరు.

'మీరు మాకు వద్దు, మా దగ్గర ఉండద్దు, మా ఇంటికి రావద్దు' అంటే మేమే కాదు, ఈ వయసులో ఉన్న ఏ తల్లిదండ్రులయినా ఎలా తట్టుకోగలరు"

అంటుంటే దుఃఖంతో ఆమె గొంతు పూడుకుపోయింది. "మీ అన్నలాగా డబ్బున్నవాళ్ళు వృద్ధాశ్రమాలలో పడేసి పోతున్నారు. డబ్బులేని వాళ్ళు ముసలివాళ్ళని వాళ్ళ ఖర్మానికి రోడ్లమీద వదిలేసి పోతున్నారు.

పని చేసుకోగలిగే శక్తి ఉన్నవాళ్ళు ఎలాగోలా పనిచేసుకుని బతుకీడుస్తున్నారు. పని చేయగలిగే శక్తి లేనివాళ్ళు పనిచేయలేక, తిండిలేక, అడుక్కోవటానికి ముఖం చెల్లక, బలవంతంగా ప్రాణాలు తీసుకుంటున్నారు. ఇలా జరగటానికి కారణమేంటో తెలుసా తల్లీ! కొంతమంది, కొంతమందేంటి... చాలామంది కోడళ్ళు 'అత్తమామలు కూడా తమ తల్లిదండ్రుల లాంటివారే కదా' అని అనుకోకపోవటమే.

అందుకే, ఇప్పుడు వృద్ధాశ్రమాలకి ఆదరణ ఎక్కువైంది. అక్కడ మేం బతికున్నాం అంటే, ఉన్నాం అంతే!

మా మనసులెంత కుమిలిపోతున్నాయో నీ అన్నావదినలకు అక్కరలేదు. మాకు ఈ శిక్ష ఎందుకుపడిందో తెలీదు కానీ, మేమనుభవిస్తున్న ఈ వ్యథ ఇంకెవరికీ రాకూడదమ్మా" అంటూ, మళ్ళీ దుఃఖం ఉప్పెనలాగా ముంచుకురాగా కూతుర్ని కౌగిలించుకుని భోరుమంది ఆ తల్లి. తల్లి మాటలకు రజనీకి చెంపమీద ఛెళ్ళున చరిచినట్లనిపించింది అంత బాధలోనూ. "పూరుకోమ్మా, పూరుకో... అన్నయ్యిలా చేయడమేమిటి? వాడొచ్చాక నేను మాట్లాడతాను" అంది ఏడుస్తూ. తల్లి బాధతో ఆమె హృదయం కోతకు గురైంది. దుఃఖం నుండి తేరుకున్న సావిత్రమ్మ, "మీ అత్తయ్యగారు వాళ్ళు రాత్రేనటగా వచ్చింది. వాడి పెంపకం విషయంలో మేమేదైనా పొరపాటు చేశామేమోగానీ, నీ విషయంలో మాకు చాలా తృప్తిగా ఉంది. నీలాంటి మంచి కోడలు దొరికిందని వాళ్ళు చాలా సంతోషపడుతున్నారు. మీరైనా ఆనందంగా ఉండండి, అది చాలు" అంది.

తల్లి మాటలకు గిల్టీగా ఫీలయింది రజని. ఇంకానయం, తను అన్నతోగానీ, తల్లితోగానీ మాట్లాడకపోవటమే మంచిదయిందనుకుంది. అంతలో మాధవ పిలవటంతో, "సరే, పడుకోండమ్మా, పొద్దుపోయింది" అంటూ వెళ్ళిపోయింది. మూడోరోజు ఉదయం వినోద్ వచ్చాడు. అతను రాగానే తల్లిదండ్రుల ముఖంలో కాంతి తగ్గటం గమనించింది. అన్నతో మాట్లాడాలన్నా అందరూ అతని చుట్టూ ఉన్నారు. సాయంత్రం వరకూ అలాగే జరిగిపోయింది.

సాయంత్రం అందరూ టీ తాగటం అయ్యాక, వినోద్- తల్లితో "అమ్మా, ఇక బయలుదేరుదాం. ఎనిమిది గంటలకు ట్రైన్ ఉంది" అన్నాడు.అందరూ ఉన్నా అక్కడ ఒక క్షణం నిశ్శబ్దం ఆవరించింది. అంతలో మాధవ గొంతు సవరించుకుని "చూడు వినోద్, ఇకనుండి అత్తయ్యగారూ మామయ్యగారూ మా ఇంట్లో, మా దగ్గరే ఉంటారు" అన్నాడు. అతని మాటకు వినోద్, రజనీ, అత్తమామలూ విస్తుపోయి చూశారు. అది వాళ్ళకి వూహించని పరిణామం. "అదికాదు బావా!" అంటూ ఏదో చెప్పబోయాడు వినోద్.

"ఇంకేం చెప్పకు, నీవక్కడకు తీసుకెళ్ళినా, హోమ్లోనే కదా వాళ్ళుండేది. ఇక్కడుంటే కూతురి దగ్గరున్నామన్న సంతోషమైనా ఉంటుంది వాళ్ళకి. ఇంటికి పెద్దదిక్కు ఎంత అవసరమో నీకు తెలీదు వినోద్. అమ్మానాన్నలంటే మనమెప్పటికీ తీర్చుకోలేని తీరని రుణం. పెద్దవారితో కలిసి ఉండాలి, వాళ్ళకి సంతోషాన్ని కలిగించాలి. అలా ఉంటేనే ఆ ఇంట్లో శాంతి, సుఖం, సంతోషం ఉంటాయి. ఇలాంటి అభిప్రాయం మనమే మన పిల్లలకి కలిగించాలి. ఇప్పుడు నువ్వు మీ అమ్మానాన్నలని చేసినట్లే, రేపు నీ కొడుకులు నిన్ను చేయరా! దూరంగా ఉంచితే పెద్దవాళ్ళు పడే బాధ నీకప్పుడే అర్థంకాదులే. నేనేమీ కోపంగా చెప్పటం లేదు వినోద్. వాళ్ళిక్కడుంటే వాళ్ళకీ మనశ్శాంతిగా ఉంటుంది. మాకూ ఇంకో అమ్మానాన్నలకి సేవ చేసుకునే భాగ్యం కలుగుతుంది. మనస్ఫూర్తిగా చెప్తున్నా, ఇక నువ్వేం ఆలోచించక బయల్దేరు" అన్నాడు. వినోద్ తల దించుకుని వెళ్ళిపోయాడు. మాధవ వైపు చూడటానికి ముఖం చెల్లలేదు రజనీకి. అందరూ ఎవరి గదుల్లోకి వాళ్ళు వెళ్ళిపోయారు. గదిలోకి వెళ్ళటంతోనే మాధవ పాదాలమీద వాలిపోయింది రజని. "ఏయ్ ఏంటిదీ, లే, లే..." అంటున్న అతనితో- "ఇన్నాళ్ళూ మీతో కలిసి కాపురంచేసి కూడా మీ మనసు అర్థంచేసుకోలేకపోయానండీ.

అత్తయ్యా వాళ్ళవిషయంలో ఎంతో కఠినంగా మాట్లాడాను. నన్ను క్షమించండి. మీరెంతో పెద్ద మనసుతో మా అమ్మానాన్నలకు ఆశ్రయం ఇచ్చారు. మీ రుణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేను" అంది ఏడుస్తూ. "పిచ్చి రజనీ, నాకు మా అమ్మానాన్నా, మీ అమ్మానాన్నా వేరుకాదు. ఆరోజు మీ అమ్మ నీతో చెప్పినపుడే మీ నాన్నగారు మాకు చెప్పారు. అప్పుడే అమ్మానాన్నా నేనూ ఇలా నిర్ణయించుకున్నాం.

నిన్ను సర్ప్రైజ్ చేద్దామని నీకు చెప్పలేదు. ఏదో చిరాకులో మాట్లాడతావుగానీ నీ మనసేలాంటిదో నాకు తెలీదా" అన్నాడు. అతనికి తనపైగల నమ్మకానికి మరోసారి గిల్టీగా ఫీలైంది. హాల్లోకొచ్చిన రజనీకి అత్తమామలు దేవతల్లాగా కనిపించారు. వెళ్ళి వాళ్ళ పాదాలకి దణ్ణం పెట్టుకుంది. తరవాత తల్లికీ తండ్రికీ కూడా. "ఇదేంటమ్మా, ఇప్పుడెందుకూ..." అని అడిగిన వాళ్ళకు, ఇవాళ పెద్దవాళ్ళ ఆశీర్వాదం తీసుకోవాలని 'ఈటీవీ శుభమస్తు'లో చెప్పారండీ" అంది. 'మా కోడలెంత బంగారం' అని అత్తమామలూ, 'కూతురెంత పద్ధతికలదో' అని తల్లిదండ్రులూ మురిసిపోతుంటే,

గదిలోనుండి అది చూసిన మాధవ- రజని తెలివికి నవ్వుకున్నాడు.. ఇప్పుడు మనం ఏదయితే చేస్తామో అదే చివరకి మనకి జరుగుతోంది..

దయచేసి అర్థం చేసుకోగలరు. మన ఉమ్మడి కుటుంబాలను మనం కాపాడుకుందాం.. మన పిల్లలకు ఆరోగ్యకరమైన మంచి భవిష్యత్తునిదాం.. ఓపికగా చదివి నందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు...

# Charity & Miscellaneous
















# Sports


















# Picnic




















Hyderabad house
INDIAN CUISINE
Biryani Place
Trinethra
Super Market
CELEBRATE THE INDIAN FLAVORS WHILE YOU SHOP
Hyderabad House Ph: 614-396-9221
Address :
8481 Sancus Blvd,Columbus ,OH- 43240
Trinethra Ph: 614-396-9023
Address :
8481 Sancus Blvd,Columbus ,OH- 43240

# దీపావళి ధమాకా



## దీపావళి

సంస్కృతంలో దీపావళి అంటే దీపాల వరుస అని అర్థం. హిందువుల అతి ముఖ్య పండుగల్లో ఇది ఒకటి. చాలా పురాణ కథలు ప్రాచుర్యంలో ఉన్నా ముఖ్య విషయం వచ్చి చెడు మీద మంచికి గెలుపు. అమావాస్యరోజు అంధకారాన్ని దీపాలతో వెళ్ళగొట్టటం. ప్రాంతాన్ని బట్టి ఈ పండుగని 2,3,4,5 రోజులుగా జరుపుకుంటారు. నరకచతుర్దశిరోజు ఇంట్లోని వారందరు మంగళ స్నానాలు చేసి కొత్త బత్తలు ధరించి రక రకాల పిండివంటలు వండుకుంటారు. ఇలా వండిన వాటిని తమ బంధువులు మరియు మిత్రులతో పంచుకొని తింటారు. పిల్లలు పెద్ద వారి ఆశీర్వాదాలు తీసుకుంటారు. ఆనాటి సాయంకాలవేళ దీపాలు వెలిగిస్తారు. మరుసటి రోజు అనగా దీపావళి రోజున సాయంత్రం ఆడవారు లక్ష్మీదేవి కి తగురీతిలో పుజ,ఆరాధన చేస్తారు. తరువాత పిల్ల, పెద్ద అందరు కలిసి సరదాగా టపాకాయలు కాల్చి ఆనందిస్తారు మరుసటి రోజున కృష్ణుడు గోవర్ధనగిరిని ఎత్తి గోపాలురిని కాపాడిన దానికి గుర్తుగా గోవర్ధనపూజ చేస్తారు. ఈ దీపావళిలో మరో ప్రత్యేకత ఇంటిని రంగవల్లులతో తీర్చిదిద్దటం.






































Welcome
దీపావళి ధమాకా
PIXEL RAINBOW
Photography















*Best wishes to TACO*

*from*

# Sanjay Sadana

## & Family

# The Path to College Readiness from the

# Tutoring Club

For 28 years Tutoring Club has helped over 100,000 students worldwide achieve their goals in everything from beginning Reading to AP Calculus. This experience combined with research from the ACT and other education research organizations has allowed us to develop a clear roadmap to success for students.

**The Tutoring Club Path to College Readiness includes 5 steps in sequential order.**

1. By the end of the early elementary years (kindergarten to 3rd grade), students should be reading and writing at a minimum of 2 grade levels above their current grade level. This benchmark is best determined by results on national, standardized tests.
2. Once a student is advanced in reading and writing, then the focus should turn to achieving the same goal in mathematics: 2 or more grade levels above current grade level.
3. The third component is that by the end of 8th grade students should have developed strong "habitual academic behaviors." "Habitual academic behaviors" refers to study skills such as how to manage a workload, prioritize tasks, organize work, and plan work tasks over time.

   The first 3 steps are the most critical of the 5 steps. Research by the ACT has determined that where a student is by the end of 8th is the best predictor of how prepared a student is for college – even more so than ACT score, high school GPA, or number of AP classes taken. If the first 3 steps are tackled successfully, they lead to steps 4 and 5 – the 2 most important factors that colleges consider.
4. Achieving an exceptional high school GPA with rigorous coursework is critical for your student's opportunities. This is even more critical due to grade inflation amongst students competing for college admission. Rigorous coursework should include multiple Advanced Placement (AP) and/or College Credit Plus classes.
5. Achieving an exceptional ACT or SAT is the other factor colleges will look at for admissions decisions.

   What defines an "exceptional" GPA or ACT/SAT score? That differs significantly based on the colleges or types of college a student is considering. Tutoring Club can counsel you on your student's positioning in these areas.

   If you'd like to learn more about the Path to College Readiness and how your student is progressing on this path, please contact one of Tutoring Club's 3 locations listed in the accompanying advertisement.


Tutoring Club

LEARN MORE. DO MORE. BE MORE.

Powell/Dublin
4032 W. Powell Rd.
Powell, OH 43065
614.799.1717
PowellOH@tutoringclub.com

Hilliard/Upper Arlington
3935 Trueman Blvd.
Hilliard, OH 43026
614.664.9474
HilliardOH@tutoringclub.com

New Albany/Gahanna
4357 Morse Rd.
Gahanna, OH 43230
614.428.8886
GahannaOH@tutoringclub.com



FROM CONFUSED.
TO CONFIDENT.

MATH | READING | WRITING | ACT / SAT TEST PREP | HOMEWORK SUPPORT | COLLEGE PREP

# United Software Group Inc.

IT CONSULTING | TALENT ACQUISITION | IT SOLUTIONS PROVIDER

USA CANADA MEXICO UK INDIA

**$75 Million** Projected Revenue

**1500 Global** Workforce Strength

**50+ Clients** Of All Sizes Across Domains

**Prime Vendor**



TCS
Wipro
Capgemini
Hexaware
Collabera
Mphasis
Virtusa


**11 Offices** In 5 Countries Across Globe

**1 Dev-Center** Application Development

**250 Recruiters** Highly Qualified

USG Offices:



**Our Headquarters: United Software Group, Inc.** | 565, Metro Place South, Suite # 110, Dublin, OH 43017

Board Line: 614-495-9222 | Please visit us at : www.usgrpinc.com

Send your business queries to: info@usgrpinc.com

# ERPA

425 Metro Pl N, Suite 510
Dublin, Ohio 43017
614.718.9222
Info@ERPAgroup.com
www.ERPAgroup.com

COLUMBUS BUSINESS FIRST BPtW BEST PLACES TO WORK

Inc. 5000

10 Years on Inc. 5000

And still winning Awards!

TOP WORK PLACES COLUMBUS CEO

NATIONAL BEST AND BRIGHTEST COMPANIES TO WORK FOR

**Empathy**
**Responsibility**
**Passion**
**Agility**

These are not only our values but how we do business!

amazon web services



Founded in 2003
600+ Employees

PFS HELP OUR HEROES

Proud sponsor of the Dublin Police and Fire Scholarship Program

We deliver innovative technology service solutions to help you excel in your industry. Our solutions — including market-leading managed services and managed project offerings — are flexible and scalable as your grow toward your goals. We maintain a brilliant team of experts to address your PeopleSoft, Workday, and Oracle Cloud needs so you don't have to!